
శ్రీ

చండీశతకము

బాణకవి విరచితము



PUBLISHED BY
THE SANSKRIT ACADEMY
Patibandavari lane, Buckinghampet,
Vijayawada - 1958.



ఉపోద్ఘాతము

ప్రాచీన సంస్కృత మహాకవులలో బాణుడు, మయూరుడు అగ్రగణ్యులు. వారిలో బాణుడు 'కాదంబరి' యను మహాగ్రంథమును వచనరూపముగా రచించెను. ఆతడు చేయని కల్పన, త్రొక్కని త్రోవ లేకపోవుటచే, 'బాణోచ్ఛిష్ట మిదంజగత్' అని లోకములో వాడుకైనది. అట్టి బాణుడు మయూరునివలె వ్రాయదలచినాడన్నచో, మయూరు డెంతటివాడై యుండునో!

మయూరుడు రచించిన పెద్దగ్రంథము లేవియు కనబడవు. 'సూర్యశతకము' నూరుశ్లోకముల శతకమును మాత్రము చెప్పెను. దానివలె నుండవలెనని బాణుడు చండీశతకమును వ్రాసెను.

ఆ రెండు శతకములను గురించి విచారించుటకుముందు ఆ శతకము లే సందర్భములలో రచింపబడెనో, విశేషించి సూర్యశతక మెందుకు వ్రాయబడవలసివచ్చెనో తెలుసుకొనవలసియున్నది.

ఈ విషయములో, లోకములోనున్న కథలు గాథలుతప్ప వేరే యాధారములు లేవు. మన శ్రీనాథుడు, పోతన్నగారివలెనే బాణుడు మయూరుడు బావమరదులు. మయూరిని చెల్లెలిని బాణుడి కిచ్చినట్లు యొకవాడుక. మయూరుని కూతురిని బాణున కిచ్చినట్లు మరియొకవాడుక వున్నది. ఒకనాడు బాణుడు, ఆయనభార్య యేకాంతమం దుండగా, మయూరుడు హఠాత్తుగా ప్రవేశించి రసభంగము చేసెనని యొక కథ. రెండవది, బాణునిభార్యకు బాణునిపై ఎంగుకో కోపమువచ్చెను. ఎంత బ్రతిమాలినను శాంతించలేదు. రాత్రియంతయు అనునయించినను వినదయ్యెను. అంతట బాణుడు-

గత ప్రాయా రాత్రిః కృశతనుశశీ శీర్యత ఇవ
ప్రదీపోయం నిద్రావశముపగతో ఘూర్ణిత ఇవ
ప్రణామాంతో మానస్త్యజసి న తథాపి క్రుధ మహో.

అని మూడుపాదములు చెప్పి యాలోచించుచుండగా, మయూరుడు,

" కుచప్రత్యాసత్యా హృదయమపి తే చండి కఠినమ్ " అని

నాల్గవపాదము నందించెను. ఇదియొక కోపకారణము. 'చండి' యన్నమాటను వేరొక

కథ చెప్పెదరు. బాణుడీ నాల్గవచరణమును పూరించి, 'చండి' యనుటకు మారుగా 'సుభ్రూ' యనెను. అమితకోపము కలిగియుండుటచేతను, మిదుమిక్కిలి, కాళ్ళపైబడిన బాణుని తన్నినందునను, 'సుభ్రూ' అనుపదము బాగుండలేదని, 'చండి' యని మయూరుడు మార్చెనని, దీనివల్లను ఆమెకు కోపము వచ్చెనట.

మూడవకథ :- మయూరు డొకనాడు ప్రొద్దుననే లేచి, 'నిర్యాతి ప్రియమందిరాత్ కలిపతే స్వాశ్లాజ్జయా క్రీడవ' యన్నట్లు, ప్రియుమందిరమునుండి వచ్చుచున్న ఒక సుందరిని చూచెను. చూచి, ఆమె సౌందర్యమును, ఆమెయున్న స్థితిని ఎనిమిది శ్లోకములలో వర్ణించెను. ఆ యెనిమిది శ్లోకములకు మయూరాష్టక మని పేరు. చిరకాలము దేశాంతరగతు డైనందునకో, మరి యేకారణముచేతనో, ఆ సుందరి బాణుని భార్యయని గుర్తించలేదు. తన నట్లు శృంగారభంగితో వర్ణించినందుల కామెకు మయూరునిపై మహాగ్రహము కలిగెను. కారణ మేదైనను కోపము వచ్చుటమాత్రము నిజము. కోపగించి, "కుష్ఠురోగి కమ్ము" అని శపించెను. 'ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్' అని, రోగనివారణకు సూర్యశతకమును చెప్పెను. మరియొకగాథనుబట్టి మయూరుడు

రాజదర్శనమునకు వెళ్ళినట్లును, కుష్ఠువాడగుటచే దర్శనము లభించలేదనియు, అంతట నూరు త్రాళ్ళతో ఉట్టి నొకదానిని కట్టి, అందులో కూర్చొని, క్రింద మంటను చేసి, ఒక్కొక్క శ్లోకమును చెప్పి ఒక్కొక్క త్రాటిని కోసెననియు, నూరు శ్లోకములు అయిన తరువాత సూర్యుడు ప్రత్యక్షమైనట్లును, సూర్యుని యనుగ్రహముచే నీరోగుడైనట్లును కలదు.

సూర్యశతకమును చూచి, దానివలె మరియొక శతకమును రచించవలెనని బాణునికి కుతూహల ముదయించెను. ఏ దేవత నుద్దేశించి చెప్పవలయునా యను విషయములో వెదక నక్కరలేక, సూర్యశతకరచనకు కారణభూతురాలెవ్వరో, ఎవరు అగ్రహ పరవశముతో, అనునయ విముఖయై, పాదతాడనమును సైతము చేసి చండియని పిలువదగి యుండెనో, అట్టి తన భార్యావృత్తాంతమును మనసునం దుంచుకొని, చండీశతకమును రచించెను. దేవిని స్తుతించి ఇల్లాలి అలుక పూన్పిన వాడయ్యెను.

సూర్యశతకము మనదేశములో ప్రచారములో నున్నది గాని, చండీశతక మున్నదనియే యెరుగరు. పండితులు సైతమెరుగరు. సూర్యశతకమును ఇటాలియనుభాష

లోనికి డాక్టర్ కార్లో బారన్ హైమన్ వ్రాసెను. వద్దాది సుబ్బారాయుడుగారు, ఆకుండి వ్యాసమూర్తిశాస్త్రిగారు తెనుగులో వ్రాసిరి. శ్రీనాథుడు కాశీఖండములో 7, 8 శ్లోకములను సీసములుగా వ్రాసెను.

నా కీనడుమ కొలంబియా యూనివర్సిటీవారు ఇంగ్లీషులో ప్రచురించిన సంస్కృత గ్రంథము కాకతాళీయముగా లభించెను. దానిలో సూర్యశతకము, చండీశతకము, రెంటియొక్క శ్లోకములు ఇంగ్లీషు అక్షరములలో వ్రాయబడియుండెను. అంతియకాక మయూరాష్టకము మొదలైన మయూరశ్లోకము లున్నవి. సూర్య శతకమునకు యింగ్లీషులో తాత్పర్యము, చండీశతకమునకు ఆభాషలోనే తాత్పర్యమును న్యూయార్కు సిటీకాలేజి లాటిన్ అధ్యాపకులు జార్జ్ పేన్ క్వాకెన్‌బాస్ వ్రాసిరి. ఆ ఇంగ్లీషు చండీశతక శ్లోకములే నా కాధారము. ఆ తాత్పర్యమే తెలుగు తాత్పర్యమునకు మూలము. సూర్యశతకమునకు అర్థము, తాత్పర్యము వ్రాసి వావిళ్ళవారు మహోపకారమొనర్చిరి. ఆ పుస్తకము సులభముగా దొరుకుటచేతను, మూలమును ఇంతకుపూర్వమే ముద్రించినందునను, తిరిగి వాటికి తాత్పర్యము వ్రాయలేదు.

సూర్యశతకమునకు పూర్వము శతకములున్నవో లేవో చెప్పలేము. ఒక్కవిష యమునుగురించి ఒక్క పద్యము చెప్పుటయే సామాన్యులకు కష్టము. అట్టిచో, ఒక విషయమును గురించి నూరుశ్లోకములు చెప్పుట ఎంతకష్టమో, కవికి యెంతశక్తియుండవ వలెనో చెప్పనక్కరలేదు. కాని, రానురాను శతకరచన చాలా తేలికయైనది. ఒక్క విషయముమీద నూరుపద్యములు చెప్పుటకుమారుగా, నూరువిషయములను ప్రస్తుతమో అప్రస్తుతమో, చెప్పి, చివరకు మకుటమును తగిలించుట పరిపాటియైనది. సూర్యశతక మట్టిదిగాదు. అది యపూర్వమై యద్భుతమైన గ్రంథము. అట్టి సర్వాంగ సౌందర్యము గల రచన కనబడదు.

దీని రచనాపద్ధతి ఇట్లున్నది: ముందు ప్రభావర్ణనము (43 శ్లో); తరువాత సూర్యాశ్వవర్ణన (6 శ్లో); ఆపైన సారథియైన అనూరువర్ణన (12 శ్లో); ఆమీద రథవర్ణన (11 శ్లో); అంతట మండలవర్ణన (8 శ్లో); చివర రవివర్ణన (20 శ్లో); సూర్యోదయ మీక్రమము ననుసరించియేకదా యుండును! అన్నియు స్రగ్ధర వృత్తములే. ప్రతిశ్లోకమునందును ఆశీస్సుండును. అనుప్రాసలతో యమకములతో,

చాల శ్లోకములలో శ్లేషతోను, నారికేళపాకముగా నుండును. కొన్ని శ్లోకములలో ఒక్క యక్షరము 20ని మించియుండును. అట్టివి యీ క్రింది శ్లోకములు.

6	శీర్ణ ఘ్రాణాంఘ్రి	ఘ్ర
12	ప్రాచి	చ
33	భూత్వాజంభస్య	భ
36	గంధర్వ్యై	ద్య
40	వాచాం	చ
70	నిస్స్వద్దానాం	ద్ద
94	సాద్రిద్యార్వీ	శ
98	వగ్రైర్	గ్ర

కంసుడు 25, 45, 54 హిమవంతుడు 10, 58

మేనక 63 సముద్రుడు 84 నృసింహమూర్తి 11

జయ, విజయ 12, 15, 19, 21, 32, 33, 38.

శృంగారవర్ణన 27, 37, 49, 71, 72, 72A, 74, 75, 76, 77, 81, 82.

చండీశతకములో అనుప్రాసలు, యమకములు తక్కువలేవు. శ్లేష రెండు మూడు శ్లోకములలోమాత్ర మున్నది. సూర్యశతకములో కొన్ని శ్లోకములవలె, ఒక్క-యక్షరముతో నిర్వహించబడిన వృత్తములులేవు.

సూర్యునికి నూటికిమించి పేళ్ళుండుటచే మయూరుడు, చెప్పినదానిని చెప్పక నూరుశ్లోకములను వ్రాయగలిగెను. బాణునికి అట్టిభాగ్యము లేదు. గున్నపోతునకు మహిషము, లులాయము అని రెండే పేళ్లు. శతకమం దంతట మహిషశబ్దమును వాడ వలసిన వాడయ్యెను. చివరశ్లోకములోమాత్రము 'లులాయ'మును వాడెను.

పో లి క లు

సూర్యశతమును అనుకరించి చండీశతకమును బాణుడు వ్రాసినట్లు అనేక శ్లోకములలో కనబడును. సూర్యశతక మొదటిశ్లోకపు మొదటిపాదములో, భ, ధ, స, యక్షరములను మయూరుడు వాడెను వాటినే బాణుడును వాడెను.

జంభారాతీభ కుంభోద్భవమివ దధతస్సాంద్ర సిందూర రేణుం
మాధంతీ ర్వ్యిభ్రమం భ్రూరధర విధురతా కేయమస్యాస్యరాగం,

సూర్య	చండీ
49	45
58	23
71	66
88	80
89	6
99	98

రెండు శతకములను పోల్చి చూడఁగా, మయూరుని బాణుడు సమీపించి నాడేమోగాని, మించినవాడుమాత్రము కాడు. వారిద్దరు మేరుపర్వతము, వింధ్య పర్వతములవంటివారు. తక్కువ యెక్కువలు నిర్ణయించుటకు మనబుద్ధులు చాలవు.

బాణ మయూరులను స్మరించి నమస్కరించని కవులు లేరు. ఆదిశంకరులు, బాణ మయూరులు, ఏకకాలపువారు కారేమోనని తోచుచున్నది. అయినను, శంకర విజయములో యీ శ్లోకమున్నది. శాక్తేయుడైన బాణునిచేత సౌరుడైన మయూరుని చేత ఆచార్యస్వామివారు తమ భాష్యశ్రవణము చేయించినారని జెప్పిన యీ శ్లోకము ప్రధాన మల్లనిబర్హణన్యాయ నిదర్శనముగా చెప్పబడినట్లు తోచుచున్నది.

స కథాభి రవంతిషు ప్రసిద్ధాన్
విబుధాన్ బాణ మయూర దండి ముఖ్యాన్
శిథిలీకృత దుర్మతాభిమానాన్
నిజభాష్య శ్రవణోత్సుకాం శ్చకార॥

అంతటి కోపనయై రెండవ సత్యభామ యనదగిన బాణునిభార్య పేరు తెలియదు. మయూరుని భార్యకూడా యెవరో తెలియదు కాని, ఆయనకుమారుని పేరు 'శంకు' ఆతడును ప్రతిభావంతుడే యనుటకు శ్లోక మొక్కటి యున్నది. తండ్రిది నారికేళ పాకమైతే కుమారునిది ద్రాక్షపాకము. శృంగారమునకుకూడా తండ్రి స్రగ్ధరలను వ్రాసెను. 'శంకు' శార్దూలములతో సరిపుచ్చుకొనెను.

శతకములను చదువవలసిన పద్ధతి

లోలోపల చదువుటకంటె బిగ్గరగా చదువుటలో విశేషమున్నది. ధ్వని చెవి కెక్కి మనస్సులోన నాటును. చదువరులదృష్ట్యా పద్యము, అర్థము యీ రెంటిలో పద్యమే ప్రధానము. అర్థమగువరకు వేచియుండుటబట్టి, యీ రోజులలో ఎవ్వరికి ఒక్క పద్యము నోటికిరాదు. విద్యాగ్రహణపద్ధతి యేమనగా, అర్థము కాకుండగనే చిన్నతనములో వల్లెవేయుట. భూమిలో విత్తనము నాటినట్లే. కొంతకాలమునకుగాని పూలు, కాయలు కాయదు. చెల్లేకాదు, మన యాహారమునట్టిదే. ముందుతినుట తరువాత జీర్ణించుకొనుట. జీర్ణితాహారములను (ప్రిడిజెస్టెడ్ ఫుడ్) జీర్ణశక్తిలేని కేవలదుర్బలుల కిత్తురు. అర్థమైనను కాకపోయినను, బిగ్గరగా ధారాళముగాచదివినచో, వృత్తముయొక్క

నడక, శబ్దముల చమత్కారము, ధ్వని, మనసునకు గట్టిగా పట్టును. అప్పుడు అర్థమును తెలుసుకొనవలెనని ఆత్రత కలుగును. పద్యములను వల్లెవేయుటలో కిటుకు కనిపట్టిన వారికి, యీ రెండు శతకములు ఒక లెక్క గాదు. కావున శ్రద్ధాభక్తులతో ఈ రెండు శతకములను బుద్ధిమంతులు చదివి ధన్యులగుదురుగాక యని యాశించుచున్నాము.

పార్వతీ పరమేశ్వరుల ద్యూతము

విజయే కుశలస్త్ర్యక్షో
న క్రీడితు మహామనేన సహాశక్తా
విజయే కుశలోఽస్మి
నతు త్ర్యక్షో ఉక్షద్వయ మిదం పాణౌ॥

పార్వతి : విజయా (చెలికత్తె) త్ర్యక్షుడు (ముక్కంటి) పాచికలఆటలో నిపుణుడు. నే నాయనతో ఆడలేను.

శివుడు : నేను ఆటలో గట్టివాడనే : అయితే నాకు (త్ర్యక్ష) మూడుపాచికలు లేవు. చేతిలో రెండే యున్నవి.

నాకౌకో నాయకాద్యై ర్ద్యువసతిభి రసి శ్యామధామా ధరిత్రీం
రుంధన్ వర్ధిష్ణువింధ్యాచలచకితమనోవృత్తిభి ర్వీక్షితో యః
పాదోత్పిష్ట స్స యస్యా మహిషసురరిపు ర్న్యాఘ్రరాంతావలంబీ
లేభే లోలేంద్రనీలోపలశకలతులామ్ స్తా దుమా సా శ్రియే వః. ౧౭

ఇంద్రుడు ముందుగా గల దేవతలను ఆకాశమునుండి క్రిందికిచూడగా, కత్తి రంగువలె నీలముగానున్న మహిషాసురుడు వింధ్యపర్వతమని భ్రాంతిపడి, వింధ్య పర్వతము మరల పెరుగుచున్నదా యని భయము గొలిపెను. ఉమపాదము క్రింద నలిగి చచ్చిన తరువాత వాడు, దేవిపాదముయొక్క కడియపు అంచుననున్న ఇంద్రనీల మణివలె కనబడెను. అట్టి యుమ మీకు శుభముల నిచ్చుగాక.

చండీశతకము

దుర్వారస్య ద్యుధామ్నామ్ మహిషితవపుషో విద్విషః పాతు యుష్మాన్
పీత్వా ప్రేతపాల స్వపురుషపటుషు ప్రేషితోర్ణా-స్తం పృషత్కః
యః కృత్వా లక్ష్యభేదమ్ హృతభువనభయో గామ్ విభిద్య ప్రవిష్టః
పాతాళం పక్షపాళీ పవనకృత పతత్తార్క్ష్యశంకాకులాహిః.

గర్వయుక్తుడైన మహిషాసురుని ప్రాణములను యమపురానికి పంపిన పదునైన బాణమును పార్వతీదేవి వదలెను. ఆ బాణము వానిని చంపి, లోకములయొక్క భయమును పోగొట్టి, పాతాళము చొచ్చెను. ఆ బాణము చివరనుండెడి ఱెక్కలచేయు చప్పుడువల్ల గరుత్మంతుడు వచ్చుచున్నాడని పాములు భయపడజొచ్చెను. అట్టి పార్వతీదేవి మిమ్ము రక్షించుగాక.

వజ్రం విన్యస్య హారే హరిరిపుగళితం, కంఠసూత్రే చ చక్రం
కేశాన్ బధ్వాఽహిపాశై ర్ధృతఘనసగదా ప్రాక్ప్రలీనాన్ పినహ్య
దేవా నుత్సారణోత్కా కిల మహిషహతౌ మీలితో హ్రేపయంతీ
హ్రీమత్యా హైమవత్యా విమతి విహతయే తర్జితా స్త్రాజయా వః.

మహిషాసురుని చేత హైమవతి [illegible] [illegible] [illegible] ఉండగా
రాగా, [illegible] పాటదోలవలె సన్నిహితులగా [illegible], [illegible] [illegible]
ఇంద్రుని చేతిలోనుంచి జారిన వజ్రాయుధము [illegible]. [illegible] [illegible] పడిన
చక్రమును ఉంచెను. దేవి [illegible] [illegible] [illegible] [illegible]. [illegible]
గద చేతిలో పెట్టెను. ఇట్లు చేసి దేవతలను సిగ్గు [illegible] హైమవతి [illegible]
కోపపడెను. అట్టి [illegible] [illegible] [illegible] కాపాడుగాక.

ఖడ్గే పానీయ మాహ్లాదయతి హి మహిషన్, పక్షపాతీ పృషత్కః
శూలే నేశో యశోభాగ్భవతి, పరిలఘు స్స్యా ద్వధార్హేపి దండః
హిత్వా హేతీ రితీవాఽభిహతిబహులితప్రాక్తనాపాటలిమ్నా
పార్ష్ణైవ ప్రోషితాసుమ్ సురరిపు మవతా త్కుర్వతీ పార్వతీ వః.

కత్తిలో వీడు త్రాగి సంతోషించగలిగినది యున్నది. (ధార) బాణము పక్షపాతబుద్ధిగలది. (ప్రక్కనపడు గుణము) శూలముతో చంపినచో శివు డనిపించుకొని కీర్తి సంపాదించును. చంపదగినవానిని కర్రతో కొట్టిన చాలదు. ఇట్లు తలచి, ఆయుధములను అటుపెట్టి, మడమయొక్క యెఱుపు ఇనుమడించునట్లుగా నొక్కి చంపెను, అట్టి పార్వతి మిమ్ము రక్షించుగాక,

కృ త్వేద్భ క్క ర్మ లజ్జాజనన మనశనే శక్ర మాఽసూ న్విహాసీ
ర్విత్తేశ స్థాణుకంఠే జహి గద మగదస్యాఽయ మే వోపయోగః
జాత శ్చక్రి న్విచక్రో దితిజ ఇతి సురాం స్త్య క్తహేతీన్ బ్రువంత్యా
వ్రీడా మాపాదితారి ర్జయతి విజయయా నీయమానా భవానీ.

ఓ ఇంద్రా! ఆయుధమును పారవేసి, సిగ్గుపడవలసినపనిచేసితివి. అనశనుడవై తే (వజ్రాయుధము లేనివాడు) అయితివిగాని అనశనుడవు : అన్నము తినకుండామాత్రము ప్రాణములను పోగొట్టుకొనకుము. ఓ కుబేరా! నీవు అగదుడవై తివి. గద లేనివాడ వైతివి. ఇక చేయగలిగినది అగదుడవై (వైద్యుడవై) శివుని మెడ నలుపును మాన్పుము. ఓ చక్రీ! నీవు విచక్రుడవై తివి. మహిషాసురుడు సైన్యము లేనివా డయ్యెను. యుద్ధములో పారిపోయిన దేవతల నీ విధముగా జయమేలమాడి భవాని సిగ్గుపడునట్లు చేసెను. అట్టి భవానికి జయమగుగాక.

దేవ్యా వో వాంఛితాని చ్ఛలమయమహిషోత్సేషరోషానుషంగా-
న్నీతః పాతాళకుక్షిమ్ హృతభువనభయో భద్రికాయాస్స పాదః
యః ప్రాదక్షిణ్యకాంక్షావలయితవపుషా వంద్యమానో ముహూర్తా-
చ్ఛేషేణ వేణుకాంతోపలరచితమహానూపురాభోగలక్ష్మీః. ౨౨

కపటియైన మహిషాసురుని కోపముతో దేవి త్రొక్కుటచేత (లోకములు భయము లేనివయ్యెను) దేవిపాదము పాతాళము నంటెను. దేవి పాదమునకు ప్రదక్షిణము చేయుతలపుతో శేషుడు కాలికిచుట్టుకొనెనా యనునట్లుగా, కాలి కడియమందున్న చంద్రకాంతమణులు ప్రకాశించెను. అట్టి భద్రకాళి మీ కోర్కెల నిచ్చుగాక.

శూలం తూలం ను గాఢం ప్రహార హార హృషీకేశ కేశోఽపి వక్రి
శ్చక్రే కేనాఽకారి కిమ్ మే పవిః రవతి న హి త్వాష్ట్రశత్రో! ద్యురాష్ట్రమ్
పాశాః కేశాఽబ్జనాశా స్యనల! న లభసే ధాతు మిత్యాత్తదర్పమ్
జల్పన్ దేవాన్ దివౌకోరిపు రవధి యయా సాఽస్తు శాంత్యై శివా వః.

శివా! నీ త్రిశూలము దూదివలె నున్నదేమి. గట్టిగా పొడువుము. హృషీకేశ! నీ చక్రమునతో నా వెండ్రుకలు కూడ ఉంగరములు చుట్టుకొన్నట్లయ్యెను. ఇంద్రా! నీ ఆయుధము నీ దిక్కును (తూర్పు) రక్షించుటలేదు. వరుణ! నీ పాశములు తామర తూండ్లు. అగ్ని! నీవు కాల్పలేవు. ఇట్లు దేవతలను దెత్తి పొడుచుచుండగా, శివ మహిషాసురుని చంపెను. అట్టి శివ మీకు సిరుల నిచ్చుగాక.

శార్ఙ్గిన్ ! బాణం విముంచ భ్రమసి బలి రసౌ సంయతః కేన బాణో
గోత్రారే! హన్మ్యహం తే రిపు మమరరిపు స్త్వేష గోత్రస్య శత్రుః
దైత్యా వ్యాపాద్యతాం ద్రాగజ ఇవ మహిషో హన్యతే మన్మహేఽ ద్యే
త్యుత్రా స్యోమా పురస్తా దను దనుజతనుమ్ మృద్నతీ త్రాయతాం వః.

శార్ఙ్గీ! (విష్ణుమూర్తి) నీ బాణమును ప్రయోగించుము. మహిషాసురుడు, బలి యను కొంటివా : బాణము నేల వెనుకకు లాగియుంచితివి ? గోత్రారి! (ఇంద్రుడు) నీ విరోధిని చంపుచున్నాను. వీడు గోత్రములను (కులము) నాశనము చేయువాడు. దైత్యులారా! యీనాడు నా పండుగకై, పోతుమేకవలె దున్న నరకబడనున్నది. త్వరగా నరుకుడు. ఇట్లు ఉమ దేవతలను ముందు హేళనచేసి తరువాత మహిషాసురుని చంపెను. అట్టి ఉమ మిమ్ము రక్షించుగాక.

స్పర్ధావర్ధితవింధ్యభూధరభరవ్యస్తా ద్విహాయ స్తలమ్
హస్తా దుత్పతితా ప్రసాదయతు వః కృత్యాని కాత్యాయనీ
యాం శూలా మివ దేవదారుఘటితామ్ స్కంధేన మోహాంధ ధీ
ర్వధ్యోద్దేశ మశేషబాంధవకులధ్వంసాయ కంసోఽనయత్.

వసుదేవుని వంశమును నాశనము చేయుటకు కాత్యాయనిని వధ్యశిలవద్దకు, దేవదారుచక్కతో చేసినశూలమును భుజముమీద వైచుకొని పోయినట్లు, భుజముమీద వైచికొని, కంసుడు పోవుచుండెను. హిమవంతుని యంత ఎత్తుగా ఉండవలెనని పెరుగుచున్న వింధ్యపర్వతమో యనునట్లు పెరిగి, యా బరువుతో కంసుని చేతిని అణచి వైచి, కాత్యాయనిపై కెగిరిపోయెను. అట్టి కాత్యాయని మీకృషికి ఫల మొసగును గాక.

తూర్ణం తోష త్తురాషట్ప్రభృతిషు శమితే శాత్రవే స్తోత్రకృత్సు
క్లాంం తేవోపేత్య పత్యు స్తుతభుజయుగలస్యాల మాలంబనాయ
దేహార్ధే గేహబుద్ధిమ్ ప్రతివిహితవతీ లజ్జయాఽఽలీయ కాళీ
కృచ్ఛ్రిం వోఽనిచ్ఛ యైవాఽపతితఘనతరాశ్లేషసౌఖ్యా విహంతు.

మహిషాసురవధ యైనవెంటనే, ఇంద్రాది దేవతలు స్తోత్రములు చేయుచుం డగా, దేవి [illegible] చాపియున్న [illegible] చేతులలోనికి వచ్చెను. (అక్కడనుం [illegible]) ఆమె యిట్లు తనకు తెలియకుండా సందువలెనని తలపుతోవలె, శివుని శరీరములో సగమై, సిగ్గుతో [illegible]గా [illegible]కొనియుండెను. అట్టి కాళి మీ కష్టములను పోగొట్టుగాక.

ఆస్తాం ముగ్ధేఽర్ధచంద్రః క్షిప సురసరితమ్ యా సపత్నీ భవత్యాః
క్రీడా ద్యూతేష్వభిజ్ఞా విముంచాఽపగమల మము నైకేన మే పాశకేన
శూలం ప్రాగేవ లగ్నం శిరసి యదబలా యుధ్యసేఽన్యా ద్విదగ్ధమ్
హాసోత్ప్రాసాలాపత్రై రితి దనుజ ముమా నిర్దహంతీ దృశా వః.

ఓ ముగ్ధురాలా : అర్ధచంద్ర బాణమును వేయుట మాని, నీ సవతి యైన గంగను విసురుము. (పాచికల) ఆట రెండు పాశములతో ఆడవలెను. రెండవ దానినికూడా వేయుము. నీ త్రిశూలము వేయనక్కరలేదు. ఆడుదానితో యుద్ధము చేయవలసినందుకు నా తలలో శూల మిదివరకే యేర్పడెను. చమత్కారముగా మాట్లాడుచు అపహసించుచున్న మహిషాసురుని ఉమ, కంటిమంటతో కాల్చి చంపెను. అట్టి ఉమ మిమ్ము రక్షించుగాక.

వక్త్రాణాం విక్లవః కిమ్ వహసి బత రుచమ్ స్కంద ! షణ్ణాం విషణ్ణామ్
అన్యాః షణ్మాతర స్తే భవ భవ సకల స్త్వమ్ శరీరార్ధ లబ్ధ్యా
జిహ్మామ్ హన్మ్యద్య కాళీ మితి సమ మసుభిః కంఠతో నిర్గతా గీర్
గీర్వాణారే ర్యయోచ్ఛామృదుపదమృదిత స్యాఽద్రిజా సాఽవతా ద్వః.

కుమారస్వామి ! ఎందుకు ముఖము లారు వాల్చుకొని దిగులుపడుచున్నావు. నీ కితర తల్లులు ఆరుగు రున్నారు. శివ ! నీవు పూర్ణశరీరుడవు కమ్ము. ఇదుగో కాళిని యిప్పుడే చంపుచున్నాను. పార్వతీదేవి మృదువైన పాదముతో విలాసముగా త్రొక్కగానే, మహిషాసురునికి ఆమాటలతోపాటు ప్రాణములు కూడా బయటకు వచ్చెను. అట్టి పార్వతి మిమ్ము రక్షించుగాక.

గాహస్వ వ్యోమమార్గమ్ గతమహిషభయై ర్బ్రధ్న ! విస్రబ్ధ మశ్వైః
శృంగాభ్యాం విశ్వకర్మన్నఘటయసి న నవమ్ శార్ఙ్గిణ శ్శార్ఙ్గమన్యత్
ఐభీ త్వజ్యిష్ణు రేయమ్ బిభృహి మృదు మిమామీశ్వరే త్యట్టహాసా
గౌరీ వోऽవ్యాత్ క్షతారి స్స్వచరణగరిమగ్రస్త గీర్వాణగర్వా.

ఓ సూర్యుడా! ఇక ధైర్యముతో ఆకాశమార్గ మంతటను తిరుగుము. నీ గుఱ్ఱములకు మహిషభయము లేదు.

ఓ బ్రహ్మ ! శార్ఙ్గికి, మహిషాసురుని కొమ్ములతో క్రొత్త ధనుస్సు చేయుచున్నావా, లేదా ?

ఓ శివా! గరుకైన గుచ్చుకొను యేనుగుచర్మ మేల ధరించెదవు. ఈ మెత్తని చర్మమును కట్టుకొనుము. గౌరి ఇట్లు చులకనగా మాట్లాడుచు దేవతల గర్వమడచి, మహిషాసురుని కాలితో త్రొక్కి చంపెను. అట్టి గౌరి మిమ్ము రక్షించుగాక.

క్షిప్తో బాణః కృత స్తే త్రిక, వినతితతో నిష్ఫలీ పృష్ఠదేశః
ప్రహ్వాద్రో నూపురస్య క్షతరిపుకుపితః పాదపాత్తె ర్ద్రిశోఽగాత్
సంగ్రామే సంనతాంగి వ్యథయసి మహిషస్సై కమన్యా సపి త్వం
యే యుధ్యంతేఽత్ర నైవేత్యుపతు పతిపరీహాస హృష్టా శివా వః.

చాపము బాగాలాగి బాణము వేయగా, పొట్టగాదమున్న చూచు మడము వళులు పోయినవి. మహిషాసురుని నెత్తిగాన పాదముతో [illegible] పున్నందున, [illegible] రముయొక్క చప్పుడు ప్రసోదము [illegible] నెక్కు [illegible]. సంగిన దేహము గల చండి! యుద్ధములో మహిషాసు [illegible] నిచేనా [illegible]. అక్కడ [illegible] వారిని కూడా చంపితివి. శివు డిట్లు [illegible] గా విని, శివ సంతోషించెను. అట్టి శివ మిమ్ము రక్షించుగాక : (బాణము [illegible] ప్రహారము. [illegible] ముగ్గురు రాక్షసులు. బాణశబ్దము, [illegible]. [illegible] అనుశబ్దము, [illegible] ప్రయో[illegible]గము,

[illegible] (క్రోధము) [illegible] ఏ [illegible] (త్రిపుర) [illegible] అనుమానము [illegible] (త్రిణ) [illegible] [illegible]

మేరౌ మే రౌద్రశృంగక్షతవపుషి సుహో నైవ సేత్రా సటీనామ్
భర్తారో రిక్తతామ్యత్తపసి హిత మభూ న్నిష్ప్రభావో౽త్ర కోఽపి
పతా నోన్న మృష్యతే యన్మహిష కలుషితా స్వస్వనీ మూర్ధ్ని మాన్యా
శంభో ర్భింద్యా ద్ధసంతీ పతిమితి శమితారాతిరీతీ సుపూ వః.

మేరుపర్వతము కొమ్ములతో పొడవబడి మొక్కపోయినప్పుడు నాకు కోపము రాలేదు. నదులన్ని భర్తయైన సముద్రముతో కొండినప్పుడు చేయునడిననుకోపము రాలేదు. సముద్రము యెండిపోవుట, నిష్ప్రభను గనుక, ఒకరికి

(శివునికి) యిష్టమే. శివుని తలపైనున్న పూజ్యురాలైన గంగను కలుషమగునట్లు చేయుటమాత్రము సహించను. ఇట్లని, శివుని యెత్తిపొడుచుచు, ఉమ మహిషాసురుని చంపెను. అట్టి ఉమ మీ దుఃఖమును పోగొట్టుగాక.

సద్యస్సాధితసాధ్య ముద్ధృతవతీ శూలం శివా పాతు వః
పాదప్రాంతవిషక్త ఏవ మహిషాకారే సురద్వేషిణి
దిష్ట్యా దేవ వృషధ్వజో యది భవా నేషాఽపి న స్వామినీ
సంజాతా మహిషధ్వజేతి జయయా కేళౌ కృతేఽర్ధస్మితా.

శూలపుపోటుకు చచ్చిపడియున్న మహిషాసురుని దేహమునుండి శూలమును లాగుచు, వానిపై పాదాగ్రమును శివ మోపియుండగా చూచి జయ, శివుని చూచి అయ్యా, మీరు యెద్దువాహనమైతే, అమ్మగారికి దున్నపోతువాహనము వచ్చినదని హాస్యమాడెను. అట్టి శివ మిమ్ము రక్షించుగాక.

విద్రాణేంద్రాణి కిమ్ త్వమ్, ద్రవిణదదయితే
పశ్య సంఖ్యామ్ స్వసఖ్యాః
స్వాహే స్వస్థా స్వభర్త్ర ర్యమృతభుజి ముధా రోహిణీ రోదితీవ
లక్ష్మి శ్రీవత్సలక్ష్మోరసి వససి పు రేత్యార్త మాశ్వాసయంత్యామ్
స్వర్గస్త్రీణామ్ జయాయాం జయతి హతరిపో ర్హ్రీపితం హైమవత్యాః॥

ఓ ఇంద్రాణి! ఎందుకు ఆందోళనపడుట? కుబేరభార్య! చూడు మీ స్నేహితురా లేమిచేయునో? స్వాహా! స్వస్థత చెందుము: నీభర్త హవ్యము భుజించగలడు: రోహిణీ! నిష్కారణముగా నేడ్చెదవేల? లక్ష్మీ! మరల వెంటనే విష్ణువు రొమ్మున నుండగలవు. ఇట్లు జయ, స్వర్గస్త్రీల నూరడించుచుండగా ఇంచుక సిగ్గిలిన హైమవతి మహిషాసురుని చంపెను. అట్టి హైమవతి సిగ్గుకు జయము కలుగునుగాక.

నిర్వాణః కిం త్వమేకో రణశిరసి శిఖిన్, శార్ఙ్గధన్వాఽపి విద్యం
స్తత్తే ధైర్యం క్వ యాతమ్ జహిహి జలపతే దీనతాం త్వం నదీనః
శక్తో నో శత్రుభంగే భయపిశున సునాసీర నాసీరధూళి-
ధిగ్వ్యాసీ క్వేతి జల్పన్ రిపు రవధి యయా పార్వతీ పాతు సా వః॥

ఓ అగ్ని! నీవొక్కడవే ఓడిపోతి వనుకుంటివేమో. విష్ణువుకూడా అశక్తు డయ్యెను. ఓ వరుణ! నీ ధైర్య మేమైనది. దీనుడవు గావు, నదీనుడవు (నదులకు భర్త) ఓ యింద్రా! నీవు పిరికివాడివి. నీ సేన నడుచునప్పుడు లేచు దుమ్ము శత్రువు నేమియు చేయలేకున్నది. ఛీ, పొండి అని పోటుమాటలు మాట్లాడుచుండగా మహిషాసురుని పార్వతి చంపెను. అట్టి పార్వతి మిమ్ము రక్షించుగాక,

నందిన్నానందదో మే తవ మురజమృదుస్సంప్రహారైః ప్రహారైః
కిం దంతే రోమ్ని రుగ్ణే వ్రజసి గజముఖ త్వం వశీభూత ఏవ
నిఘ్నన్నిఘ్నన్నిదానీం ద్యుజన మిహ మహాకాల ఏకోఽస్మి నాన్యః
కన్యాఽద్రే ర్దైత్య మిత్థమ్ ప్రమథపరిభవే మృద్నతీ త్రాయతాం వః॥

ఓ నంది! నీదెబ్బలు మద్దెలదెబ్బలవలె సంతోషము కలిగించుచున్నవి. ఓ గణపతి! వెంద్రుకపాటి నీదంతము విరిగిపోయినది. ఎందుకు అటుయిటు తిరిగెదవు. నీవు నా వశమైతివి. నేనే మహాకాలుఁడను: దేవతలను సంహరించెదను. మహిషాసురుఁడిట్లు ప్రమథులను తూలనాడుచుండగా పార్వతి వానిని చంపెను. అట్టి పార్వతి మిమ్ము రక్షించుగాక.

వజ్రం మజ్జ్నో మరుత్వా న్హరహరి రురస శ్శూల మీశ శ్శిరస్తో
దండం తుండా త్కృతాంత స్త్వరితగతి గదా మస్థితోఽర్థాధినాథః
ప్రాపద్ యత్పాదపిష్టే ద్విషి మహిషవపు ష్యంగలగ్నాని భూయోఽ
ప్యాయూం షీవాఽయుధాని ద్యువసతయ ఇతి స్తాదుమా సా
శ్రియే వః॥

మహిషాసురుని ఉమ చంపినతరువాత, ప్రాణములను రక్షించుకొన్నట్లు దేవతలు, వాని దేహములో తగులుకొనియున్న ఆయుధములను రక్షించుకొనిరి. ఎముకలలోని వసమునుండి ఇంద్రుడు వజ్రాయుధమును, గొమ్మునుండి చక్రి చక్రమును, తలనుంచి శూలమును శివుడు నోటిలోనుండి యముడు దండమునున్ను, ఎముకలలోనుంచి కుబేరుడు గదను, తీసికొనిరి. అట్టి ఉమ మీకు శుభముల నిచ్చుగాక!

దృష్ట్వా వాసక్తదృష్టిః ప్రథమ మివ తథా సంముఖీనాఽఽభిముఖ్యే
స్మేరాహాసప్రగల్భే ప్రియవచసి కృతశ్రోత్రపేయాధికోక్తిః
ఉద్యుక్తా నర్మకర్మ ణ్యావతు పశుపతౌ పూర్వవ త్పార్వతీ వః
కుర్వాణా సర్వ మీషద్వినిహితచరణాలక్తకేవ క్షతారిః॥

ఒకరికొకరు యెదుట పడినప్పుడు పశుపతియైన శివునిమీద కటాక్ష దృష్టి, పశుపతియైన మహిషునిమీద క్రోధదృష్టి; శివుడు పరిహాసమాడినప్పుడు నవ్వు, మహిషు డాడినప్పుడు మండిపడుట, శివునితో విలాసముగా విహరించుట, మహిషునితో యుద్ధముచేయుట, శివునియెడ అపేక్ష, మహిషునియెడ నిర్లక్ష్యము: ఇట్లుండి పార్వతి మహిషుని చంపి, లత్తుకపూసినట్లు నెత్తుటితో యెర్రనైన పాదము కలదయ్యెను. అట్టి పార్వతి మిమ్ము రక్షించుగాక,

దైత్యో దోర్దర్పశాలీ నహి మహిషవపుః కల్పనీయాభ్యుపాయో
వాయో వారీశ విష్ణో వృషగమన వృషన్ కిం విషాదో వృథైవ
బధ్నీత బ్రధ్నమిశ్రాః కవచ మచకితా శ్చిత్రభానో దహారీన్
ఏవమ్ దేవాన్ జయోక్తే జయతి హరరిపో హ్రేపితం హైమవత్యాః.

పరాక్రమశాలియైన మహిషాసురునియెడ సామాన్యపు ఉపాయములు పనికి రావు. ఓ వాయు, వరుణ, విష్ణు, శివ, ఇంద్ర! ఎందుకు నిరుత్సాహులై యున్నారు? పిరికిపందలవలె నుండక, సూర్యునితోగూడా మీరందరు కవచములను ధరింపుడు. అగ్ని! చిత్రచిత్రమైన మంటలతో శత్రువులను దహించుము. ఇట్లు జయ పలుకు చుండగా హైమవతి సిగ్గుచెందినదై, మహిషాసురుని చంపెను. అట్టి హైమవతిసిగ్గుకు జయము కలుగుగాక.

ఆవ్యోమవ్యాపిసీమ్నాం వన మతి గహనం గ్రాహమానో భుజానాం
అర్చి ర్మోక్షేణ మూర్ఛా దవదహనరుచాం లోచనానాం త్రయస్య
యస్యా నిర్మజ్జమజ్జచ్చరణభరనతో గాం విభిద్య ప్రవిష్టః
పాతాళం పంకపాతోన్ముఖ ఇవ మహిష స్త్రా సదుమా సా శ్రియే వః॥

ఉమయొక్క బాహువులు, ఆకసమంటు చెట్లుగల అరణ్యమువలె నుండెను. మహిషాసురుడు ప్రవేశించగా, మూడు నేత్రములనుండి పుట్టిన మంటలు అరణ్యమునకు మంటపెట్టెను. మహిషుడు మూర్ఛిల్లెను. అంతట దేవి పాదముతో త్రొక్కగా నిప్పువేడి భరించలేక నీళ్ళలో దుమికినట్లు, నేల పగులకొట్టుకొని పాతాళపు టడుసు లోనికి పోయెను. అట్టి ఉమ మీకు సిరులనిచ్చుగాక.

నీతే నిర్వ్యాజదీర్ఘా మఘవతి మఘవద్వ్రజలజ్జానిదానే
నిద్రాం ద్రాగేవ దేవద్విషి ముషితరుష స్సంస్మరంత్యా స్స్వభావమ్
దేవ్యా దృగ్భ్య స్త్రిసృభ్య స్త్రయ ఇవ గళితా రాశయోర క్తతాయా
స్త్రాయంతామ్ వ స్త్రిశూలక్షతకుహరభువో లోహితాంభస్సముద్రః.

ఇంద్రుని వజ్రాయుధమునుకూడా సిగ్గుపరచిన మహిషాసురుని దీర్ఘనిద్ర పోవునట్లు చేసినవెంటనే, దేవికి కోపముచల్లారి ప్రసన్నయయ్యెను. శూలపు పోటులు తగిలి మూడుగా ప్రవహించుచున్న నెత్తుటియేరులు, దేవి మూడుకండ్లనుండి ప్రసరించుచున్న యెర్రని కోపమా యన్నట్లుండెను. ఆ రక్తసముద్రము మిమ్ము రక్షించుగాక.

కాళీ కల్పాంతకాలాకుల మివ సకలం లోక మాలోక్య పూర్వం
పశ్చాచ్ఛిన్నే విషణ్ణే విదితదితిసుతా లోహితా మత్సరేణ
పాదోత్క్షిప్తే పరాసౌ నిపతతి మహిషే ప్రాక్స్వభావేన గౌరీ
గౌరీ వః పాతు పత్యుః ప్రతినయన మివాఽఽవిష్కృతాన్యోన్యరూపా॥

దేవి, కల్పాంతసమయమునందు లోకముయొక్క వ్యాకులస్థితిని చూచి నల్లగను, (కాళి) తన పాదములను మహిషాసురుడు కొమ్ములతో పొడవ చూచినప్పుడు కోపముతో (లోహిత) యెఱ్ఱగను, చచ్చిపడియున్న మహిషాసురునిచూచి, పూర్వమువలె (గౌరి) తెల్లగను, ఉండెను. శివుని త్రినేత్రములు, దేవియొక్క మూడు రూపములుగా ధరించినవా యనునట్లు గౌరి యుండెను. అట్టి గౌరి మిమ్ము రక్షించుగాక.

గమ్యం నాగ్నే ర్న చేందోస్సపది దినకృతాం ద్వాదశానామసహ్యామ్
శక్ర స్యాక్ష్ణాం సహస్రం సహ సురసదసా సాదయంతం ప్రసహ్య
ఉత్పాతోగ్రాంధకారాగమ మివ మహిషం నిఘ్నతీ శర్మ దిశ్యా
ద్దేవీ వో వామపాదాంబురుహనఖమయైః పంచభి శ్చంద్రమోభిః॥

మహిషాసురుడు అగ్ని చేతగాని, చంద్రుని చేతగాని, ద్వాదశాదిత్యుల చేతగాని జయించుటకు వీలులేకుండెను. వాడు దేవతాసమూహములను, ఇంద్రుని వేయికండ్లను నాశనముచేసెను. క్రమ్ముకొనివచ్చుచున్న ఘోరాంధకారమో యనునట్లుండిన మహిషాసురుని, ఆయుగురు చంద్రులనదగిన యెడమకాలి అయిదు గోళ్ళచేత చంపెను. అట్టిదేవి మీకు సుఖమిచ్చుగాక.

దత్త్వా స్థూలాంత్రమాలావళివిఘసహసద్ఘస్మరప్రేతకాంతమ్
కాత్యాయన్యాఽఽత్మనైవ త్రిదశరిపు మహాదైత్యదేహోపహారం
విశ్రాంత్యై పాతు యుష్మాన్ క్షణ ముపరి ధృతమ్ కేసరిస్కంధభిత్తే
ర్బిభ్రత్తత్కేసరాళీ మళిముఖరరణన్నూపురం పాదపద్మమ్॥

కాత్యాయని మహిషాసురుని చంపి వాని కళేబరమును ఆడపిశాచములకు ఉపహారముగా నిచ్చెను. తినుటకేదియు లేక ఒక్క ప్రేవులుమాత్రము మిగిలియుండుట చూచి, అవి వికటాట్టహాసము చేసెను. తుమ్మెదల మోత మ్రోయుచున్న నూపురము గల పాదమును, దేవి క్షణము విశ్రాంతికొరకు, గడవలెనున్న సింహపు వీపున నుంచెను. సింహము జూలు, కాలికి కుచ్చు పెట్టినట్లుండెను. అట్టి కాత్యాయని పాద పద్మము మిమ్ము రక్షించుగాక.

కోపే నేవారుణత్వమ్ దధ దధికతరాలక్త్యలాక్షారసశ్రీః
శ్లిష్యచ్ఛృంగాగ్రకోణక్వణితమణితులాకోటిహుంకారగర్భః
ప్రత్యాసన్నాత్మమృత్యుప్రతిభయ మసురై రీక్షితో హం త్వరీ న్వః
పాదో దేవ్యాః కృతాంతోఽపర ఇవ మహిష స్యోపరిష్టా న్నివిష్టః॥

దేవియొక్క పాదము కోపముతో యెర్రగా నున్నట్లుండి, లత్తుక యెరుపుతో మరింత యెర్రగా కనుపించెను. మహిషుని కొమ్ముతగిలి నూపురము, కోణముతో వాయించినట్లు శబ్దముచేసెను. దానిసిచూచి రాక్షసులు మృత్యువాసన్నమగుచున్నదని భయపడిరి. ఆ కాలిని మహిషాసురునిమీద నుంచగా, రెండవ యమునివలెనుండెను. (యమునివాహనము దున్నగనుక) అట్టి దేవిపాదము మీ శత్రువులను సంహరించుగాక.

ఆహంతుం నీయమానా భరవిధురభుజ స్రంసమానోభయాంసమ్
కంసే నైనాంసి సా వో హరతు హరియశోరక్షణాయ క్షమాఽపి
ప్రాక్ ప్రాణా నస్య నాఽఽస్య ద్గగన ముదపత ద్గోచరం యా శిలాయాః
సంప్రాప్యాఽఽగామి వింధ్యాచలశిఖరశిలావాసయోగోద్య తేవ॥

బరువుచేత వంగిన భుజములపై కంసుడు, చంపుటకు మోసుకొనిపోవుచుండగా క్షమ, విష్ణుమూర్తి పరాక్రమమును కాపాడదగిన దయ్యును, కంసుని చంపక విడిచెను. కంసుడు రాతిమీద కొట్టగానే ఆకసమున కెగిరెను. ఆ యెగురుట, కాబోవు పుట్టినిల్లైన వింధ్యపర్వత శిఖరమును స్మరించుచున్నదా యన్నట్లుండెను. అట్టి క్షమ మీ పాపములను పోగొట్టుగాక.

సామ్నా నామ్నాయయోనే ర్ధ్రుతి మకృత హరే ర్నాపి చక్రేణ
భేదాత్

సేంద్ర స్యైరావణ స్యాప్యుపరి కలుషితః కేవలమ్ దానవృష్ట్యా
దాంతో దండేన మృత్యో ర్నచ విఫలయతో క్త్రాభ్యుపాయోహతోఽరి
ర్యే నోపాయ స్సపాద స్సుఖయతు భవతః పంచమ శ్చండికాయాః.

మహిషాసురుడు సామోపాయమునకు లోబడడు. (వేదములకు మూలమైన బ్రహ్మదేవుని సామవేదమును లక్ష్యము సేయడు) భేదబుద్ధిగలవా డగుటచే, భేదించు శక్తిగల విష్ణుచక్రమును లక్ష్యముచేయడు, యముని దండమునకు లొంగడు. మదజలము కారినంతవిరివిగా ఐరావతము దానముల నిచ్చినప్పటికి లెఖ్ఖచేయడు. ఇట్లు సామ దాన భేద దండోపాయములు వ్యర్థయయ్యెను. కాని అయిదవ ఉపాయమైన చండిక పాదముతో చంపబడెను. అట్టి చండిక మీకు శుభములనిచ్చుగాక,

భర్తా కర్తా త్రిలోక్యా స్త్రిపురవధకృతీ పశ్యతి త్ర్యక్ష ఏషా [యేతి
క్వ స్త్రీ క్వాఽఽయోధనేచ్ఛా నతు సదృశ మిదమ్ ప్రస్తుతం కిం మ
మత్వా సవ్యాజసవ్యేతరచరణచలాంగుష్ఠకోణాభిమృష్టమ్
సద్యో యా లజ్జి తేవాసురపతి మవధీ త్పార్వతీ పాతు సా వః॥

నాభర్తయైన శివుడు, ముల్లోకములను సృజించగలవాడును, త్రిపురములను దహించినవాడును, నన్ను చూచుచున్నాడు. స్త్రీనైన నాకు యుద్ధముమీద అభిలాష యెందుకు ? ఈపనిని చేయబూనుట బాగుండలేదు. అని యిట్లు పార్వతి సిగ్గుపడుచు (నేల వ్రాయుచుండగా) కదలుచున్న, వాడియైన యెడమకాలి బొటనవ్రేలు మహిషాసురునికి తగిలి వాడు చచ్చెను. అట్టి పార్వతి మిమ్ము రక్షించుగాక.

వృద్ధోక్షో న క్షమస్తే భవతు భవ భవద్వాహ ఏషోఽధు నేతి
క్షిప్తః పాదేన దేవం ప్రతి ఝటితి యయా కేళికాంతం విహస్య
దంతజ్యోత్స్నావితానై రతనుభి రతను ర్వ్యక్త్వృతార్ధేందుభాభిః
గౌరో గౌరేవ జాతః క్షణ మివ మహిష స్సాఽవతా దంబికా వః॥

ఓ శివా, నీ వాహనమైన యెద్దు ముసలిదైనది. ఇదిగో దీనిని తీసికొనుము అని అంబిక నవ్వుచు కాలితో మహిషాసురుని శివునివద్దకు తన్నెను. అర్ధచంద్రుని కాంతిని క్రిందుచేయు తన దంతకాంతితో క్షణములోనే గౌరమై (తెల్లనైన) గౌరేవ యెద్దువలెనే అయ్యెను. అట్టి అంబిక మిమ్ము రక్షించుగాక.

ప్రాక్కామం దహతా కృతః పరిభవో యేన త్రిసంధ్యాన్తైః
ర్సేర్ష్యా వోఽవతు చండికా చరణయోః స్వం పాతయంతీ పతిమ్
కుర్వాత్యాఽభ్యధికం కృతే ప్రతికృతం ముక్తేన మాలో ముహు
ర్బాష్పేణాఽఽహితకజ్జలేన లిఖితం స్వం నామ చంద్రే యయా॥

పూర్వము మన్మథుని కాల్చి చంపినందుకు కోపమువచ్చి, త్రిసంధ్యలు కాళ్ళపై బడునట్లుగా శివునిచేత చండిక కాళ్ళకు మ్రొక్కించుకొని కోపమును తీర్చుకొనెను. ఇంతటి అధికమైనశిక్ష విధించినది చాలక, ఏడుపుమిషతో, కంట కాటుకతో కలసిన కన్నీళ్ళతో (సిరా) చంద్రునిమీద తన పేరును వ్రాసుకొనెను. అట్టి చండిక మిమ్ము రక్షించుగాక.

తుంగాం శృంగాగ్రభూమిమ్ శ్రితవతి మరుతాం ప్రేతకాయే నికాయే
కుంజౌత్సుక్యా ద్విశత్సు శ్రుతికుహరపుటం ద్రాక్కకుప్ కుంజరేషు
స్మిత్వా వ స్సంభృతాసో ర్దశనరుచికృతాకాండకైలాసభాసః
పాయా త్పృష్ఠాధిరూఢే స్మరముషి మహిష స్యోచ్చహా సేవ దేవీ॥

చచ్చిపడియున్న మహిషాసురుడు, తన దంతకాంతివల్ల, కైలాసమువలె తెల్లగా నుండెను. అదిచూచి భ్రమపడి, ఉన్నతప్రదేశమని దేవతలు, విరిగిన కొమ్ముకొనకు పోయిరి. దిగ్గజములు, నీడకొరకు వాని చెవిరంధ్రములో దూరెను. ఇవిచూచి చండి ముసిముసినవ్వు నవ్వెను. కాని, శివుడుకూడా కైలాస మనుకొని మూపునెక్కగానే దేవి విరగబడి నవ్వెను. అట్టి దేవి మిమ్ము రక్షించుగాక.

కృత్వా పాతాళపంకే క్షయరయమిళితై ర్కార్ణ వేచ్ఛావగాహమ్
దాహా న్నేత్రత్రయాగ్నే ర్వలయనవిగళచ్ఛృంగశూన్యోత్తమాంగః
క్రీడాక్రోడాభిశంకం విదధ దపిహితవ్యోమసీమా మహిమ్నా
వీక్ష్య క్షుణ్ణో యయాఽరి స్తృణ మివ మహిష స్సాఽవతా దంబికా వః॥

చండియొక్క మూడు నేత్రములనుండి పుట్టిన అగ్ని చేత కరిగిపోయిన కొమ్ములుగల మహిషాసురుడు ప్రళయకాలపు పాతాళపు టడుసులోనికి దుమికెను. ఆదివరాహమా యను శంక కలిగించినట్లుండెను. వాని దేహము ఆకాశము నిండియున్నప్పటికి మహిషాసురుని, దేవి గడ్డిపోచవలె అణగద్రొక్కెను. అట్టి అంబిక మిమ్ము రక్షించుగాక.

శూలే శైలావికంపం న నిమిషిత మిషౌ పట్టిశే సాట్టహాసమ్
ప్రాసే సోత్ప్రాస మవ్యాకుల మపి కులిశే జాతశంకం న శంకౌ
చక్రేఽవక్రం కృపాణే న కృపణ మసురారాతిభిః పాత్యమానే
దైత్యం పాదేన దేవీ మహిషితవపుషమ్ పింషతీ వః పునాతు॥

దేవతలు మహిషాసురునిమీద ప్రయోగించిన త్రిశూలమునకు కొండవలె కదల కుండెను. బాణములకు కనురెప్ప అయినా లేవలేదు. శూలపు పోటునకు బిగ్గరగా నవ్వెను. ఈటె నపహసించెను. వజ్రాయుధమునకు నొప్పి చెందలేదు. శంకు(మేకు)నకు భయపడలేదు. చక్రమునకు వంగలేదు. కత్తికి భయపడలేదు. అట్టి మహిషాసురుని దేవి కాలిక్రింద నలిపివేసెను. ఆదేవి మిమ్ములను పవిత్రులుగా చేయుగాక.

చక్రే చక్రస్య నాఽస్త్ర్యా నచ ఖలు పరశో రక్షతక్షుర ప్రస్య నాఽసే
ర్యద్వక్త్రం కైతవావిష్కృతమహిషతనో విద్విష త్యాజిభాజి
ప్రోతా త్ర్యాస్రేన మూర్ధ్న స్సఘృణ మభిముఖాయాతయా కాలరాత్ర్యాః
కల్యాణా న్యాననాబ్జం సృజతు తదసృజో ధారయా వక్రితం వః॥

మహిషాసురుడు వైచిన చక్రమునకుగాని, గొడ్డలికిగాని, బాణమునకుగాని, కత్తికిగాని, దేవి ముఖకమలమునకు యెట్టిమార్పు కలగలేదు. ఆమె ప్రయోగించిన యీటె తలలో గుచ్చుకొని రక్తధారలు ప్రవహించగా చూచి దయను కనబరచెను. అట్టి కాళరాత్రి (చండి) యొక్క ముఖపద్మము మీకు శుభములనిచ్చుగాక.

హస్తా దుత్పత్య యాంత్యా గగన మగణితా ధైర్యవీర్యావలేపమ్
వైలక్ష్యేణేవ పాండుద్యుతి మదితిసుతారాతి మాపాదయంత్యాః
దర్పా నల్పాట్టహాసద్విగుణితరసితా స్సప్తలోకీజనన్యా
స్తర్జన్యా జన్యదూత్యో నఖరుచితతయ స్తర్జయంత్యా జయంతి॥

కంసుని పరాక్రమము లెక్కచేయక వాని చేతిలోనుంచి మాయాశక్తి ఆకసమున కెగరెను. కంసుడు సిగ్గుచేతవలె తెల్లబోయెను. ఏడు లోకములకు తల్లియైన దేవి తన చూపుడువ్రేలితో కంసుని బెదరించుచుండెను. ఆవ్రేలి నఖకాంతిపుంజము గరువపు నవ్వుయొక్క కాంతిచేత యినుమడించెను. ఆ కాంతిపుంజములకు జయము కలుగుగాక.

ప్రాలేయాచలపల్వలైకబిసినీ సాఽఽర్యాఽస్తు వ శ్శ్రియసే
యస్యాః పాదసరోజసీమ్ని మహిషక్షోభాత్ క్షణంవిద్రుతాః
నిష్పిష్టే పతితా స్త్రివిష్టపరిపౌ గీత్యుత్సవోల్లాసినో
లోకా స్సప్త సపక్షపాతమరుతో భ్రాంతిస్మ భృంగా ఇవ॥

దేవి పాదముయొక్క అంచున యేడులోకములు, కమలముచుట్టును మూగిన తుమ్మెదలవలె నుండెను. మహిషాసురుడు కలిగించు క్షోభచేత, తుమ్మెదలు చెదరినట్లే సప్తలోకములు చెదరెను. మహిషాసురుడు దేవి కాలికింద నలిగి చావగానే ఏడు లోకములు తిరిగి తుమ్మెదలవలె మూగుకొనెను. నృత్యగీతములతో సంతోషమున ఆ యేడులోకములు రెక్కల చప్పుడుతో హుంకారము చేయుచున్న తుమ్మెదలవలె నుండెను. మంచుకొండ యనెడు కొలనులో పుట్టిన ఏకైక కమలమనే చండి మీకు శుభములనిచ్చుగాక.

అప్రాప్యేషు రుదాసితాసి రశనే రారా త్కృత శ్శం కుత
శ్చక్రవ్యత్క్రిమకృ త్పరోక్షపరశు ష్శ్యాలేన శూన్యో యయా
మృత్యు ర్దైత్యపతేః కృత స్సుసదృశః పాదాంగులీపర్వతః
పార్వత్యా ప్రతిపాల్యతామ్ త్రిభువనమ్ నిశ్శల్య కల్యం తయా॥

మహిషాసురుడు బాణముచేతగాని, కత్తిచేతగాని, వజ్రాయుధముచేతగాని, చక్రముచేతగాని, గొడ్డలిచేతగాని, త్రిశూలముచేతగాని సంహరింపబడక పోయినను, వాటితో తుల్యమైన దేవియొక్క బొటనవ్రేలి కణుపుతో చంపబడెను. వాని చావుచేత మూడులోకములు సుఖము చెందెను. చండిచేత మూడులోకములు రక్షించబడుగాక.

నష్టా నష్టా గజేంద్రా నవతు న వసవః కిం దిశో ద్రాగ్గృహీతాః
శార్ఙ్గిన్ సంగ్రామయుక్త్యా లఘు రసి గమిత స్సాధ తార్క్ష్యేణ తైక్ష్ణ్యమ్
ఉత్ఖాతా నేత్రపంక్తి ర్న తవ సమరతః పశ్య నశ్యా ద్బలం స్వమ్
స్వర్నాథే త్యాత్తదర్పమ్ వ్యసు మసుర ముమాకుర్వతీ త్రాయతాం వః॥

ఓ వసువులారా! అష్టదిగ్గజములను రక్షించనక్కరలేదు, అవి పారిపోయెను. దిక్కులు శూన్యమై ఆక్రమించబడెను. యుద్ధమునకు త్వరగా సిద్ధమగు ఓ విష్ణు! నీవు వేగముగా ఎగిరి పారిపోవుటకు గరుడు డుండనే యున్నాడు. ఇంద్రా, నీ వేయికండ్లు చిల్లులు పడలేదుగదా, నీ సైన్యములు పలాయన మగుచుండగా చూడవేమి? ఈవిధముగా గర్వించి మాట్లాడుచుండగా ఉమ వాని ప్రాణములను తీసెను. అట్టి ఉమ మిమ్ము రక్షించుగాక.

శ్రుత్వా శత్రుం దుహిత్రా నిహత మతిజడో ఽప్యాగతో ఽహ్నాయ హర్షా
దాశ్లిష్య న్యైచ్ఛలకల్పం మహిష మవనిభృద్బాంధవో వింధ్యబుధ్యా
యస్యా శ్శ్వేతీకృతేఽస్మిన్ స్మితదశనరుచా తుల్యరూపో హిమాద్రిర్
ద్రాగ్ద్రాఘీయా నివాఽఽసీ దవతమసనిరాసాయ సాస్తాం దుమా వః॥

హిమవంతుడు కదలలేనివాడైనప్పటికి, కూతురు మహిషాసురుని సంహరించిన వార్తను విని, వేగముతో వచ్చెను. ఆయన బంధువులందరు కొండలేగనుక, కొండవలె పడియున్న మహిషాసురుని, వింధ్యయని కౌగలించెను. అదిచూచి పార్వతి నవ్వగా ఆమె నవ్వుయొక్క కాంతి మహిషాసురునిపై బడి తెల్లనై యుండగా, హిమవంతుడు పెరిగెనా యన్నట్లు కనబడెను. అట్టి ఉమ మీ యజ్ఞానమును పోగొట్టుగాక.

క్షిప్తోఽయం మందరాద్రిః పునరపి భవతా వేష్ట్యతాం వాసుకేఽబ్ధా
ప్రీయస్వాఽనేన కిం తే బిసతనుతనుభి ర్భక్షితై స్తార్క్ష్య నాగైః
అష్టాభి ర్దిగ్గజేంద్రై ర్సహ న హరికరీ కర్షతీమాం హతే వో
హ్రీమత్యా హైమవత్యా స్త్రిదశరిపుహతే పాం త్వితి వ్యాహృతాని॥

మందరగిరి సముద్రములో తిరిగి పడుచున్నది. వాసుకి! నీవు తిరిగి చుట్టుకొనుము. ఓ గరుడుడా ! తామరతూండ్లవలె సన్నని పాముల నేల తినెదవు. వీనిని తినుము. అష్టదిగ్గజములతో గూడా ఇంద్రుని యేనుగు, యీ పీనుగును లాగలేకున్నది. మహిషాసుర సంహారమైన తరువాత, కొంచపు సిగ్గుతో యిట్లు మాట్లాడు హైమవతి మిమ్ము రక్షించుగాక.

ఏషా ప్లోష్టా పురాణామ్ త్రయ మసుహృదురఃపాటనోఽయంనృసింహో
హంతా త్వాష్ట్రమ్ ద్యురాష్ట్రాధిప ఇతి వివిధా న్యుత్సవేచ్ఛా
హృతానామ్
విద్రాణానామ్ విమర్దే దితితనయమయే నాకలోకేశ్వరాణామ్
అశ్రద్ధేయాని కర్మ ణ్యవతు విదధతీ పార్వతీ వో హతారిః

ఈయనేనా త్రిపురములను దహించినది. ఈయనేనా నృసింహమై విరోధి రొమ్ము చీల్చినది. త్వాష్ట్రుని చంపినది యీ యింద్రుడేనా, అని పారిపోవుచున్న దేవతలను, మహిషాసుర సంహరించినందుకు చేయుచున్న ఉత్సవమునకు, అద్భుత కృత్యములు చేసిన పార్వతి పిలిచెను. అట్టి పార్వతి మిమ్ము రక్షించుగాక.

శత్రౌ శాతత్రిశూలక్షతవపుషి రుషా ప్రేషితే ప్రేతకాష్ఠామ్
కాళీ కీలాలకుల్యాత్రయ మధికరయం వీక్ష్య విశ్వాసిత ద్వ్యాః
త్రిస్రోతా స్త్ర్యంబ కేయమ్ వహతి తవ భృశమ్ పశ్య రక్తావిశేషా
న్నో మోర్ధ్నా ధార్యతే కిం హసితపతి రితి ప్రీతయే కల్పతాం వః॥

మహిషాసురుడు త్రిశూలముచే పొడవబడి హతుడయ్యెను. వాని రక్తము మూడు ప్రవాహములుగా పారుచుండగా చండి శివునిచూచి, మూడు పాయలుగా ప్రవహించు గంగ ఎర్రనై పారుచున్నది, మీరేల దీనిని మౌళిపై ధరింపరు? అని యనెను. అట్టి కాళి మీకు ప్రీతిని గలిగించుగాక.

శృంగే ప శ్యోర్ధ్వదృష్ట్యాఽధికతర మతను స్స న్నపుష్పాయుధోఽస్మి
వ్యాళాసంగేఽపి నిత్యం న భవతి భవతో భీ ర్న యజ్ఞోఽస్మి యేన
త్వం ముంచోచ్చైః పినాకిన్ పునరపి విశిఖమ్ దానవానాం పురోఽహమ్
పాయా త్తోన్సత్ర్పాస మేవం హసితహర ముమా మృద్నతీ దానవం వః॥

నీ పై కన్నును బాగాతెరచి నా కొమ్ములను చూడుము. నేను బలహీనుడను కాను. శరీరము లేనివాడనుకాను, పుష్పులు ఆయుధములుగా కలవాడనుకాను. నీ బాణములకు భయపడను. నేను యజ్ఞమునుగాను. నీ పాములకు భయపడను. మంత్రముల నెఱిగినవాడను కావున, నో పినాకీ! నీబాణమును ఆకసమువైపు వేయుము. నేనే త్రిపురుడను. రాక్షసులకు ముంగుంకువాడను. అని శివుని పరిహసించు మహిషాసురుని ఉమ త్రొక్కి చంపెను. అట్టి ఉమ మిమ్ము రక్షించుగాక.

నందీశోత్సార్యమాణాపస్మృతి సమసమన్నాకిలోకం నువత్యా
నప్త్ర ర్హస్తేన హస్తం తదనుగతగతే షణ్ముఖస్యాఽవలంబ్య
జామాతు ర్మాతృమధ్యోపగమపరిహృతే దర్శనే శర్మదిశ్యా
న్నెదీయ శ్చుంబ్యమానా మహిషవధమహే మేనయా
మూర్ధ్న్యుమా వః॥

మహిషాసుర వధోత్సవము జరుగుచుండెను. నందీశ్వరుడు దేవిని స్తోత్రము చేయుటకువచ్చిన దేవతలకు త్రోవ చూపుచుండెను. మనుమడైన కుమారస్వామి చేయి పట్టుకొని ముందు నడువగా, మేనక ఆ దేవతలకు నమస్కరించుచు వచ్చెను. అత్తగారు వచ్చుచున్నారని శివుడు ప్రక్కగా తిరిగియుండెను. అంతట మేనక, కూతురైన ఉమ శిరమును మూర్కొనెను. అట్టి ఉమ మీకు శుభముల నిచ్చుగాక.

భక్త్యా భృగ్వత్రిముఖ్యై ర్మునిభి రభినుతా బిభ్రతీ నైవ గర్వం
శర్వాణీ శర్మణే వః ప్రశమిత సకలోపప్లవా సా సదాస్తు
యా పార్ష్ణి క్షుణ్ణశత్రు ర్విగళితకులిశప్రాశపాశత్రిశూలమ్
నాకౌకోలోక మేవ స్వమపి భుజవనం సంయుగేஉవ స్త్వమంస్త॥

విపత్తులను పారదోలు శర్వాణి, భృగు, అత్రి మొదలైన మహర్షులచేత నుతించబడిన్ని గర్వమును పొందలేదు. మహిషాసురుని కాలి మడమక్రింద నలిపి చంపిన తరువాత తన చేతులు, దేవతల చేతులుకూడా వ్యర్థమని తలచెను. కులిశము, ప్రాసము, పాశము, త్రిశూలము దేవి చేతులనుండి క్రిందపడినట్లే, దేవతల చేతులనుంచికూడా అన్నీ పడెను గనుక అట్లు తలచెను. అట్టి శర్వాణి మీకు క్షేమము కలుగజేయుగాక.

చక్రం శౌరేః ప్రతీపం ప్రతిహత మగమ త్ప్రాగ్ద్వ్యధామ్నాం తు పశ్చా
దాప చ్చాపం బలారే ర్న పర మగుణతాం పూ స్త్రయప్లోషిణోఽపి
శక్త్యాఽలం మామ్ విజేతుం న జగదపి శిశౌ షణ్ముఖే కా కథేతి
న్యక్కుర్వ న్నాకిలోకం రిపు రవధి యయా సాఽవతా త్పార్వతీ వః॥

మొదట శౌరి చక్రము వెనుకకు తిరిగిపోయెను. తరువాత దేవతలసైన్యము పారిపోయెను. ఇంద్రుని ధనుస్సేగాక త్రిపురహరుడైన శివుని ధనుస్సుకూడా (గుణము) త్రాడులేనిదాయెను. ప్రపంచము నన్ను జయించలేకపోయెను: ఈ యారుముఖములు గల కుమారుడా నన్ను బల్లెముతో చంపువాడు? ఇట్లు దేవతల నపహసించుచున్న మహిషాసురుని పార్వతి చంపెను. అట్టి పార్వతి మిమ్ము రక్షించుగాక.

విద్రాణే రుద్రవృందే సవితరి తరళే వజ్రిణి ధ్వస్తవజ్రే
జాతాశంకే శశాంకే విరమతి మరుతి త్యక్తవైరే కుబేరే
వైకుంఠే కుంఠితాస్త్రే మహిష మతిరుషమ్ పౌరుషోపఘ్ననిఘ్నం
నిర్విఘ్నం నిఘ్నతీ వ శ్శమయతు దురితం భూరిభావా భవానీ॥

రుద్రులు పారిపోయిరి. సూర్యుడు భయముతో వణకజొచ్చెను. ఇంద్రుడు వజ్రాయుధమును పారవైచెను. చంద్రుడు భయపడెను. వాయువు ఆగిపోయెను. కుబేరుడు ధైర్యమును కోలుపోయెను. విష్ణువుయొక్క ఆయుధము మొక్కవోయెను. అప్పుడు భవాని, అమిత కోపముతో నున్నటువంటిన్ని, తన పరాక్రమముమీద నే యాధారపడినటువంటిన్ని మహిషాసురుని సులభముగా చంపెను. అట్టి భవాని మీ పాపములను పోగొట్టుగాక,

భూషాం భూయ స్త్వాऽద్య ద్విగుణతర మహం దాతు మేనై షలగ్నే
భగ్నే దైత్యేన దర్పా న్మహిషితవపుషా కిం విషణ్ణో విషణ్ణః
ఇత్యుక్త్వా పాతు మాతు ర్మహిషవధమహే కుంజరేంద్రాననస్య
న్యస్య న్నాస్యే గుహో వ స్స్మితసితరుచినీ ద్వేషిణో ద్వే విషాణే॥

గణపతీ! మహిషాసురుడు నీ దంతమును విరుగగొట్టెనని యెందుకు విచారించు చున్నావు. నీకు నేను రెండింతలు అలంకారయోగ్యమైనదాని నియ్యగలను. అని మహిషాసుర వధోత్సవమునందు పార్వతీదేవి చిరునవ్వు తెలుపుచేత తెల్లనైన మహిషాసురుని రెండుకొమ్ములను, గుహుడు (కుమారస్వామి) గణేశునిమీద వైచెను. అట్టి గుహుడు మిమ్ము రక్షించుగాక.

విశ్రామ్యంతి శ్రమార్తా ఇవ తపనభృత స్సప్తయ స్సప్తయస్మిన్
సుప్తా స్సప్తాపి లోకా స్తిమితముపి మహిషే. యామినీధామ్ని యత్ర
ధారాణాం శాధిరీణా మరుణిమని నభస్సాంద్రసంధ్యాం దధాన
స్తస్య ధ్వంసా త్సుతాఽద్రే రపరదినపతిః పాతు వః పాదపాత్రైః॥

గొప్ప చీకటి క్రమ్మి వస్తువులుగోచరము కాకుండెను. సూర్యుని యేడుగుర్రములు అలసిపోయి సేదతీర్చుకొనుచున్నవా యన్నట్లున్నవి. ఏడులోకములు నిద్రపోయెను. అంతట సూర్యుడు ఉదయించపోవుచు రక్తధారలవలె యెర్రని కాంతిని ప్రసరించెను. ఆయెర్రనిరంగు, సూర్యుడు సంహరించగావచ్చిన రాత్రియొక్క నెత్తురా యన్నట్లున్నది అట్లే గొప్ప చీకటినిపోలిన మహిషాసురుడు జగత్సంహారమును చేయుగా సూర్యుని యేడుగుర్రములు శ్రమచేత విశ్రమించెను. ఏడులోకములు నిద్రపోయెను. అప్పుడు పార్వతి వానిని త్రొక్కి చంపగా, యెర్రని నెత్తురు ప్రవహించెను. రెండవ సూర్యుడా అనతగు పార్వతి మిమ్ము రక్షించుగాక.

దేవారే ర్దానవారే ద్రుత మిహ మహిషచ్ఛద్మనః పద్మసద్మా
విద్రాతీ త్యత్ర చిత్రం తవ కిమితి భవన్నాఽభిజాతో యత స్సః
నాభీతోఽభూ స్స్వయం భూ రివ సమరభువి త్వం తు య ద్విస్మితాఽసీ
త్యుక్త్వా త ద్విస్మితం వః స్మరరిపుమహిషీ విక్రమేఽవ్యా జ్జయాయాః॥

దేవియొక్క చెలికత్తె జయ దేవిపరాక్రమమునకు విస్మయము చెంది యిట్లను చున్నది: ఓ అత్త, శివ, మహిషాసురుని చూచి బ్రహ్మ పారిపోయినందు కెందు కాశ్చర్యపడెదవు. బ్రహ్మ నాభిజాతుడు న+అభిజాతుడు. కులీనుడు కాడు. కాని, బ్రహ్మవలె నీవును యుద్ధభూమిలో 'నాభీతు' డ వైతివి. (న+అభీత) భయము లేనివాడవు కాకపోతివి. అనగా భయపడి పారిపోతివి. ఆ జయయొక్క విస్మయము మిమ్ము రక్షించుగాక.

నిస్త్రింశే నోచితం తే విశసన ముసస శ్చణ్డి కర్మాఽస్య ఘోరమ్
వ్రీడా మస్యోపరి త్వం కురు దృఢహృదయే ముంచ శస్త్రాణ్యమూని
ఇత్థం దైత్యైస్సదైన్యం సమద మపి సురై స్తుల్య మేవోచ్యమానా
రుద్రాణీ దారుణం వో ద్రవయతు దురితం దానవం దారయంతీ॥

క్రూరురాలా, మహిషుని రొమ్ము చీల్చుట యుక్తముకాదు. ఓ కోపస్వభావురాలా, యీ ఘోరకృత్యమును చాలించుము. ఓ కఠినహృదయురాలా, నీ ఆయుధములను పారవేయుము-అని దైన్యముగా రాక్షసులున్న, ఓ చండీ, మహిషాసురుని రొమ్ము చీల్చుట చాలా యుక్తమైనది. వానికృత్యములు ఘోరములు, వానిని చంపక విడువచూచుట నీకు సిగ్గుగాదా? ఆయుధములను వానిమీద వేయుము అని సంతోషముగా దేవతలును, ఒకేమాటలతో హెచ్చరించిరి. రుద్రాణి వానిని చీల్చివైచెను అట్టి రుద్రాణి మీ పాపములను పోగొట్టుగాక.

చక్షు ర్దిక్షు క్షిపంత్యా శ్చలితకమలినీ చారుకోశాభితామ్రమ్
మంద్రధ్వానానుయాతం ఝటితి వలయినో ముక్తబాణస్య పాణేః
చణ్డ్యా స్సవ్యాపసవ్యం సురరిపుషు శరాన్ ప్రేరయంత్యా జయంతి
త్రుట్యంతః పీనభాగే స్తనవలనభరా త్సంధయః కంచుకస్య॥

కదలుచున్న యెఱ్ఱతామరవంటి కాంతిగల కండ్లతో చండి నాలుగుదిక్కుల
చూచెను. వెంటనే కంకణములుగల చేతులనుండి బాణములు వేయగా, అవి మంద్ర
ధ్వనిచేయుచు పోవుచుండెను. సవ్యాపసవ్యముగా దేవి బాణములను వేయుచుండగా
కంచుకము, స్తనతటమువద్ద విచ్చిపోయెను. ఆదేవి కంచుకపు ముళ్ళను, కుట్లను
జయము కలుగుగాక.

బాహూత్క్షేపసముల్లసత్కుచతటం ప్రాంతస్ఫుటత్కంచుకమ్
గంభీరోదరనాభిమండలగళత్కాంచీధృతార్ధాంశుకమ్
పార్వత్యా మహిషాసురవ్యతికరే వ్యాయామరమ్యం వపుః
పర్యస్తావధిబంధబంధురలసత్కేశోచ్చయం పాతు వః॥

మహిషాసురునితో యుద్ధము చేయునప్పుడు మనోహరముగా నుండెను. కంచుకముఅంచులు వదలుటచేత, చేతులెత్తుటచేత, కుచము లగుపడుచుండెను. కాంతితో ప్రకాశించు కాంచీధృతమైన సగముచీర నాభిక్రిందికి జారుచుండెను. కేశపాశములు వీడి, మొగమున వ్రాలుచుండెను. అట్టి పార్వతీదేవియొక్క వ్యాయామ రమ్యమైన శరీరము మిమ్ము రక్షించుగాక.

పాదావష్టంభనమ్రీకృతమహిషతనో రుల్లసద్బాహుమూలమ్
శూలం ప్రోల్లాసయంత్యా స్సరళితవపుషో మధ్యభాగస్య దేవ్యాః
విశ్లిష్టస్పష్టదృష్టోన్నతవిరళబహువ్యక్తగాత్రాంతరాళా
స్త్రిస్రో వః పాంతు రేఖాః క్రమవశవికసత్కంచుకప్రాంతముక్తాః॥

త్రిశూలమును త్రిప్పుచు, కాలితో మహిషాసురుని గట్టిగా చంపుచుండగా, దేవి బాహుమూలమున్ను, త్రివళులున్ను ప్రకటితమయ్యెను. త్రివళులమధ్య తెల్లని దేహకాంతి స్పష్టముగా కనబడుచుండెను. అట్టి దేవి త్రివళులు మిమ్ము రక్షించుగాక.

చక్రం చక్రాయుధస్య క్వణతి నిపతితం రోమణి గ్రావణీవ
స్థాణో ర్బాణశ్చ లేభే ప్రతిహతి మురుణా చర్మణా వర్మణేవ
యస్యేతి క్రోడగర్భా హసితహరిహరా తస్య గీర్వాణశత్రోః
పాయా త్పాదేన మృత్యుం మహిషతనుభృతః కుర్వతీ పార్వతీ వః॥

చక్రాయుధుని (విష్ణువు)యొక్క చక్రము మహిషాసురుని రోమములకు తగిలి, రాతిమీద పడినట్టు చప్పుడు చేయుచుండెను. స్థాణుని (శివుని) బాణము వాని వీపునకు తగిలి, కవచమునకు తగిలినట్లు వెనుక కెగురుచుండెను. ఇట్లు హరిహరులను అపహసించుచు కోపముతో దేవి కాలితో మహిషాసురుని చంపెను. అట్టి పార్వతి మిమ్ము రక్షించుగాక.

కృత్వా వక్త్రేందుబింబం చలదలకలసద్భ్రూలతాచాపభంగం
క్షోభవ్యాలోలతారం స్ఫురదరుణరుచిస్ఫారపర్యంతచక్షుః
సంధ్యాసేవాపరాద్ధం భవ మివ పురతో వామపాదాంబుజేన
క్షిప్తం దైత్యం క్షిపంతీ మహిషితవపుషం పార్వతీ వః పునాతు॥

చంద్రబింబమువంటి ముఖముమీద, తీగవలెనున్న బాణముతో పోల్చదగిన కనుబొమలను, కదలుచున్న ఆకువలె త్రిప్పుచు కోపముతో కన్నులను త్రిప్పుచు ఎర్రని కాంతులు మెరయుచుండగా, సంధ్యకు మ్రొక్కినందుకు కోపముచే శివుని కాలితో తాకినట్లు, మహిషాసురుని యెడమకాలితో తాకి చంపెను. అట్టి పార్వతి మిమ్ము పవిత్రులను చేయుగాక.

గంగాసంపర్క-దుష్యత్క-మలవనసముద్భూతధూళీవిచిత్రో
వాంఛాసంపూర్ణభావాదధికతరరసం తూర్ణ మాయాత్సమీపం
క్షిప్తః పాదేన దూరం వృషగ ఇవ యయా వామపాదాభిలాషీ
దేవారిః కైతవావిష్కృతమహిషవపుస్సాఽవతా దంబికా వః॥

గంగాసంపర్కముచేత కలుషితమైన కమలముల పుప్పొడి యనెడి దుమ్ముతో విచిత్రముగానున్నట్టియు, కోర్కెను తీర్చుకొనుటకు అతి ప్రీతితో దగ్గరకు వచ్చుచున్న శివుని పార్వతీదేవి యెడమకాలితో తాకినట్లు మహిషాసురుని భద్రకాళి, అతి కఠినమైన కాలితో చంపెను. అట్టి భద్రకాళి మిమ్ములను రక్షించుగాక.

భద్రే భ్రూచాప మేత న్నమయసి ను వృథా విస్ఫురన్నేత్రబాణం
నాఽహం కేళీ రహస్యే ప్రతియువతికృతాఖ్యాతిదోషః పినాకీ
దేవీ సోత్ప్రాస మేవం ధృతమహిషతనుం దృష్ట్వ మంత స్సకోపం
దేవారిం పాతు యుష్మా నతిపరుషపదా నిఘ్నతీ భద్రకాళీ॥

ఓ, చండి! చాపమువంటి కనుబొమను వంచి, బాణములవంటి చూపులతో ఏల చూచెదవు? కేళీ సమయములో సవతి పేరు పొరపాటున పల్కిన పినాకిని కాను. ఇట్లు గర్వముగాను, కోపముగాను మాట్లాడుచున్న మహిషాసురుని అతి కఠినమైన కాలితో భద్రకాళి చంపెను. అట్టి భద్రకాళి మిమ్ము రక్షించుగాక.

అన్యోన్యాసంగగాఢవ్యతికరదళితభ్రష్టకాపాలమాలాం
శంభో స్సంత్యజ్యసంఖ్యే ఖురపుటదళితప్రోల్లసద్ధూళిపాండుః
భద్రే! క్రీడాభిమర్దీ తవ సవిధ మహం కామతః ప్రాప్త మిత్యో
ఉక్త్రైవం సోత్ప్రాస మవ్యా న్మహిషసురరిపుం నిఘ్నతీ పార్వతీ వః॥

మన ముభయులము పెనగినప్పుడు జారిపడిన కపాలమాలను శివుని కిచ్చితిని. నా కాళ్ళ గిట్టలతో త్రొక్కినప్పుడు లేచిన ధూళితో తెల్లని శరీరము కలిగి యున్నాను. అనగా శివునివలె నున్నాను. కామించి నీ సమీపమునకు వచ్చినాను. అని యిట్లు ప్రల్లదములాడు మహిషాసురుని పార్వతి చంపెను. అట్టి పార్వతి మిమ్ము రక్షించుగాక.

జ్వాలాధారాకరాళం ధ్వనితకృతభయం యం ప్రభేత్తుం న శక్తం
చక్రం విష్ణోర్దృఢాద్రి ప్రతివిహతరయం దైత్యమాలావినాశి
క్షుణ్ణ స్తస్యాఽస్థిసారో విబుధరిపుపతేః పాదపాతేన యస్యా
రుద్రాణీ పాతు సా వః ప్రశమితసకలోపప్లవా నిర్వ్యఘాతమ్॥

అగ్నిజ్వాలలను చిమ్ముచు, భయంకరమై, రాక్షససమూహములను సంహరించు విష్ణుచక్రము, మహిషాసురుని భేదించలేకపోయి వెనుకకుపోయెను. సర్వదుఃఖములను బాపునట్టి రుద్రాణి, తన కాలితన్నుతో వాని యెముకలలోని సారమును సయితము పిప్పిపిప్పి చేసెను. అట్టి రుద్రాణి మిమ్ములను తప్పక రక్షించుగాక.

గాఢావష్టంభపాదప్రబలభరనమత్పూర్వకాయోర్ధ్వభాగం
దైత్యం సంజాతశిక్షం జనమహిష మివ న్యక్కృతాగ్ర్యాంగభాగం
ఆరూఢా శూలపాణిః కృతవిబుధభయం హంతుకామం సగర్వం
దేయా ద్వ శ్చింతితాని దృఢమహిషవధావాప్తతుష్టి ర్భవాని॥

దేవతలకు భయముకొలిపెడి వాడున్ను, గర్వియున్ను, చంప సిద్ధముగానున్న వాడున్ను అయిన మహిషాసురుని తల వంగునట్లు కాలితో తొక్కి, త్రిశూలమును చేతిలోపట్టి, భవాని అణచియుంచెను. అది యెట్లుండెననగా, ఎప్పుడుటకు తలవంచుట అలవాటుచేయబడిన సాధారణపు మన్నువలె నుండెను. దేవి వెంటనే వాని సంహరించెను. అట్టి భవాని మీ చింతలను పోగొట్టుగాక.

బ్రహ్మా యోగైకతానో విరహభవభయా ద్ధూర్జటి స్త్రీకృతాత్మా
వక్షశ్శౌరే ర్వ్యశాలం ప్రణయకృతపదా పద్మవా సాఽధిశేతే
యుద్ధాత్మా మేవ మేతే విజహతు ధిగిమం య స్త్వజ త్యేష శక్రో
దృష్టం దైత్యేంద్ర మేవం సుఖయతు సమదా నిఘ్నతీ పార్వతీ వః॥

బ్రహ్మ యోగసమాధిలో నిమగ్నుడైనాడు. శివుడు జడలుదాల్చి విరహభీతితో సగము ఆడుదయ్యెను. ప్రేమతో సాధించి, విష్ణువక్షస్థలమునందు లక్ష్మి పయండి యున్నది. వారందరు యుద్ధభూమిని వదలిపోవుట బాగా నేయున్నది. ఛీ, ఇంద్రా నీవేల పారిపోవుచున్నావు. రాక్షసులలో యింద్రతుల్యుడైన మహిషాసురుడిట్లు దేవతల నపహసించుచుండగా పార్వతి వానిని చంపెను. అట్టి పార్వతి మీకు సుఖముల నిచ్చుగాక.

ఏవం ముగ్ధే కిలాఽసీః కరకమలరుచా మా ముహుః కేశపాశం
సోఽన్యస్త్రీణాం రతాఢ్యో కలహసముచితో యః ప్రియే దోషలబ్ధే
వైదగ్ధ్యా దేవ మంతఃకలుషితవచనం దుష్టదేవారినాథం
దేవీ వః పాతు పార్ష్ణ్యా దృఢతను మసుభి ర్మోచయంతీ భవానీ॥

ఓ చండీ! నీ కరకమలములతో యేల మాటిమాటికి నామీద (కేశ) పాశము లను వైచెదవు. అన్యస్త్రీరతుడైన శివునిమీద ప్రణయకోపముతో వేయుట ఉచితము. అని యీ కీలిన చమత్కారముగాను దుష్టముగాను మాట్లాడుచున్న దృఢకాయుడైన మహిషాసురుని భవాని కాలిమడమతో చంపెను. అట్టి భవాని మిమ్ము రక్షించుగాక,

బాలోఽద్యాప్యేష జన్మా సమర ముడుపభృ త్పాంసులీలావిలాసీ
నాగాస్యా శ్నాతదంత స్త్వతనుకర మదా ద్విహ్వాల శ్సోఽసి శాంతః
ధి గ్యాసి క్వేతి దుష్టం ముదితతనుముదం దానవం సస్ఫురోక్తం
పాయా ద్వ శ్శైలపుత్రీ మహిషతనుభృతం నిఘ్నతీ వామపార్ష్ణ్యా॥

కుమారస్వామి తిరిగి యిప్పుడు బాలు డయ్యెను. యుద్ధమునకు పనికిరాడు. చంద్రధరుడైన శివుడు మట్టితో ఆడుకొనుచు కాలము గడుపుచున్నాడు. తన సన్నని తుండమునుచూచి మురిసిపోవుచు గణపతి ఊరకున్నాడు. కనుక, అయ్యో, యెక్కడికి పోవుచున్నావు. అని మదముతో రంకెలువేయుచు దుష్టముగా మాట్లాడు చున్న మహిషాసురుని పార్వతి యెడమకాలి మడిమతో త్రొక్కి చంపెను. అట్టి పార్వతి మిమ్ము రక్షించుగాక.

మూర్ధ్న శ్శూలం మమైత ద్వ్యఫల మభిముఖం శంకరోత్ఖాతశూలమ్
సంగ్రామా ద్ద్వార మేత ద్ధృత మరిహరిణా మన్మనః కర్షతీవ
గర్వా ద్దేవం క్షిపంతం విబుధజనవిభూన్ దైత్యసేనాధినాథమ్
శర్వాణీ పాతు యుష్మాన్ పదభరదళనా త్ప్రాణతో దూరయంతీ॥

శంకరుడు త్రిశూలమును నామీద ప్రయోగించుట నిష్ఫలము. నా కది తల నొప్పిని మాత్రము కలుగచేయును. ఎక్కడో దూరమునుండి ప్రయోగించబడిన విష్ణు చక్రము, నా మనస్సు నాకర్షించునదై యున్నది. ఈ విధముగా దేవాధినాథులను తూలనాడుచున్న రాక్షస సేనాధినాథుడైన మహిషాసురుని శర్వాణి కాలితో త్రొక్కి చంపెను. అట్టి శర్వాణి మిమ్ము రక్షించుగాక.

భ్రామ్యద్ధామోర్వ్వదాహక్షుభితజలచరవ్యస్తవీచీన్ సకంపాన్
కృత్వా వాఽఽశుప్రసన్నాన్ పునరపి జలధీన్ మందరక్షోభభాజః
దర్పాదాయాంత మేవ శ్రుతిపుటపరుషమ్ నాద మభ్యుద్గిరంతం
కన్యాఽద్రేః పాతు యుష్మాం శ్చరణభరనతం పింషతీ దైత్యనాథమ్॥

బడబాగ్నిజ్వాలల భయముచేత సముద్రములోని తిమింగలము మొదలైన జలచరములు అటు యిటు ఎగిరిపడుచు సముద్రమును సంక్షోభింపచేసెను. ఇట్లు మహిషాసురుడు శాంతమైన సముద్రమును మందరపర్వతము కలచినట్లు, కలచివైచెను. అంత గర్వితుడై చెవులు చిల్లులుపడున ట్లరచుచు వచ్చుచున్న మహిషాసురుని పార్వతి కాలితో త్రొక్కిచంపెను. అట్టి పార్వతి మిమ్ము రక్షించుగాక.

మైనా మిందోఽభినైషీ శ్శ్రితపృథుశిఖరామ్ శృంగయుగ్మస్య పార్శ్వం
యుద్ధశ్లాఘ్యాం తనుం స్వాం రతిమదవిలసత్ స్త్రీకటాక్షాక్షమేయం
భానో కిం వీక్షితేన క్షితిమహిషతనౌ త్వం హి సంన్యస్తపాదో
దర్పా దేవం హసంతం వ్యసు మసుర ముమా కుర్వతీ త్రాయతాం వః॥

ఓ చంద్రుడా, పర్వతాగ్రము నాశ్రయించియుండు నీ శరీరమును నా కొమ్ముల దగ్గరకు రానియ్యకుము. నీవు యుద్ధమునకు తగవు. రతివిలాసముతోనుండు స్త్రీకటాక్షవీక్షణములకు మాత్రము తగుదువు.

ఓ సూర్యుడా, నీవేమిచేయుగలవు? సామాన్యపు మహిషముమీద నీ కిరణములు ప్రసరించగలవు. నామీద నీచేతగాదు. ఇట్లు గర్వించి మాట్లాడుచున్న మహిషాసురుని ఉమ చంపెను. అట్టి ఉమ మిమ్ము రక్షించుగాక.

సంగ్రామాత్త్రస్త మేతం త్యజ నిజమహిషం లోకజీవేశ మృత్యో
స్థాతుం శూలాగ్రభూమౌ గతభయ మజయం మత్త మేతం గృహాణ
దైత్యే పాదేన యస్యా శ్ఛలమహిషతనౌ శాయితే దీర్ఘనిద్రాం
భావోత్పత్తౌ జ వైవం హసతి పితృపతిం సాఽంబికా వః పునాతు॥

ఓ యమ ! యుద్ధములో భయపడిన నీ దున్నపోతును విడువుము. శూలముతో పొడిచినను భయపడక, మదముతో ఉప్పొంగుచు, దుర్జయుడైన యీ మహిషాసురుని తీసుకొనుము. అంబికయొక్క కాలితో చంపబడి పడియున్న మహిషాసురుని చూచి, సంతోషముపట్టలేక, జయ, యముని వెక్కిరించెను. అంబిక మిమ్ము రక్షించుగాక.

శ్రుత్వైత త్కర్మ భావా దనిభృతరభసం స్థాణునాఽభ్యేత్య దూరా
చ్ఛ్లిష్టా బాహుప్రసారం శ్వసితభరచలత్తారకా ధూతహస్తా
దైత్యే గీర్వాణశత్రౌ భువనసుఖముషి ప్రేషితే ప్రేతకాష్ఠామ్
గౌరీ వోఽవ్యా న్నిమిలత్సు త్రిదివిషు త మలం లజ్జయా వారయంతీ॥

లోకసౌఖ్యమును ధ్వంసముచేసిన మహిషాసురుని సంహరించిన తరువాత, ఆ వార్త విని శివుడు, చేతులుచాచి పరుగెత్తుకొనివచ్చి అతితొందరగా కౌగించెను వణకుచున్నట్టియు, ఆయాసముచేత కండ్లు త్రిప్పుచున్నట్టియు గౌరిని, కౌగలింప చూచెను. దేవతలు చూచుచున్నందున సిగ్గుచే దేవి వారించెను. అట్టి గౌరి మిమ్ము రక్షించుగాక.

భద్రే స్థాణు స్త్వమంఘ్రిః క్షతమహిషరణవ్యాజకండూతి రేషా
త్రైలోక్యక్షేమదాతా భువనభయహరః శంకరోఽతో హరోఽపి
దేవానాం నాయికే త్వద్గుణకృతవచనోఽతో మహాదేవ ఏషా
కేళా వేవం స్మరారి ర్హ్వసతి రిపువధే యాం శివా పాతు సా వః॥

ప్రియమైన చండి! నీ పాదము నిజముగా స్థాణువు. అందుచేతనే, మహిషాసురుని పోట్లాట యనెడి దురదను మాన్పెను. ముల్లోకములకు క్షేమమును కూర్చును గనుక, నీ పాదము, శంకరుడు- లోకభయమును సంహరించును గనుక, హరుడు ఓ దేవతలయొక్క నాయికా! నీ గొప్పపాదముయొక్క ఆజ్ఞను శిరసావహించుటచే అది, మహాదేవుడు మహిషాసుర సంహారసందర్భములో శివుడు యీ విధముగా శివను మేలమాడెను. అట్టి శివ మిమ్ము రక్షించుగాక.

ఖడ్గః కృష్ణస్య నూనం రహితగుణగతి ర్నందకాఖ్యాం ప్రయాతః
శత్రోర్భంగేన వామ స్తవ ముదితసురో నందక స్త్వేష పాదః
భావా దేవం జయాయాం నుతికృతి నితరామ్ సన్నిధే దేవతానాం
సవ్రీడా భద్రకాళీ హతరిపు రవతా ద్వీక్షితా శంభునా వః॥

కృష్ణుని ఖడ్గము నందకము. అనగా ఆనందమిచ్చునది. కాని మహిషాసుర యుద్ధములో దాని కాగుణము లేకపోయెను. రాక్షసునిచంపి దేవతలకు సంతోషము చేకూర్చెను గాన, దేవి యెడమపాదము నందకము. సంతోషము పట్టలేక దేవతల సన్నిధిలో జయ నుతిచేయుచుండగా, సిగ్గుపడుచున్న భద్రకాళిని శివుడు కండ్లారా చూచుచుండెను. అట్టి భద్రకాళి మిమ్ము రక్షించుగాక.

ఏకే నై వోద్గమేన ప్రవిలయ మసురం ప్రాపయా మీతి పాదో
యస్యాః కాంత్యా నఖానాం హసతి సురరిపుం హంతు ముద్యన్
సగర్వం
విష్ణో స్త్రీః పాదపద్మం బలనియమవిధా వుద్ధృతం కైతవేన
క్షిప్రం సా వో రిపూణాం వితరతు విపదం పార్వతీ క్షుణ్ణశత్రుః॥

'ఒక్కసారి కాలుయెత్తి యీ రాక్షసుని చంపెదను' అని దేవి పాదము నెత్తగా, ఆ పాదనఖకాంతి, విష్ణుపాదమును వెక్కిరించుచున్నదా యన్నట్లుండెను. బలిని చంపుటకు విష్ణువు మూడు పాదము లెత్తవలసి వచ్చెను. అప్పటికి, వంచనచే జయించెను. మహిషాసురుని చంపిన పార్వతి యీమె. అట్టి పార్వతి మీశత్రువులను నాశనము చేయుగాక.

ఖడ్గం ఖట్వాంగయుక్తం యువతి రపి విభో తే శరీరార్ధలీనా
హాస్యం ప్రాగేవ లబ్ధం సురజనసమితౌ దుష్కృతేన త్వయైవమ్
జాతా భూయోఽపి లజ్జా రణత ఇయ మలం హాస్యతా శూలభర్త
ర్ద్రాప్య దేవం హసంతం భవ మసుర ముమా నిఘ్నతీ త్రాయతాం వః॥

ఓ శివ! నీ ఖడ్గపుపిడి, కపాలముతో చేయబడినది. నీ శరీరములో సగం స్త్రీ యైయున్నది. దేవసభలో నీవు యిదివరకే నవ్వులపాలైతివి. నాతో యుద్ధము చేయుటలో తిరిగి సిగ్గు సంభవించినది. నీవు హాస్యాస్పదుడవగుటకు యిది యొకటి చాలు. ఇట్లు గర్వించి పలుకు మహిషాసురుని ఉమ చంపెను. అట్టి ఉమ మిమ్ము రక్షించుగాక.

స్థాణౌ కండూ వినోదో నుదతి దినకృత స్తేజసా తాపితం నో
తోయస్థానే న చాఽప్తం సుఖమధికతరం గాహనే నాఽంగజాతం
శూన్యాయాం యుద్ధభూమౌ వదతి హి ధిగిదం మాహిషం రూపమేవం
రుద్రాణ్యాఽఽరోపితో వః సుఖయతు మహిషే ప్రాణహృత్ పాదపద్మః॥

స్థాణువు (శివుడు)ను రాచుకొనుటవల్ల నా దురద తీరుటలేదు. సూర్యుని కిరణములచేత నా శరీరము వేడెక్కుటలేదు. వరుణలోకములో (నీళ్ళలో) దుమికినా సౌఖ్యము లేకున్నది. ఈ దున్నపోతు ఆకారమెందుకు? అందరు భయపడి పారిపోయిన యుద్ధభూమిలో మహిషాసురుడిట్లు మాట్లాడుచుండగా రుద్రాణి పాదపద్మము వానిపై పెట్టి చంపెను. అట్టి రుద్రాణి పాదపద్మము మీకు శుభముల నిచ్చుగాక.

పింషం చైచ్ఛలేంద్రకల్పం మహిష మతిగురు ర్బిభ్రగీర్వాణగర్వాం
శంభో ర్జాతో లక్ష్మియా భ్రమరహితవపు ర్ధూర మభ్యూహ్య పాతః
వామో దేవారిపృష్ఠే కనకగిరిపదం క్షేమకారోంఘ్రిపద్మో
యస్యా దుర్వార ఏవం వివిధగుణగతి స్సావతా దంబికా వః॥

మేరుపర్వతవాసులైన దేవతలకు శుభములనిచ్చునదియు, దేవతల విరోధియైన మహిషుని వీపునకు విరోధియునైన అంబికయొక్క దుర్వారమైన యెడమపాదమునకు వివిధగుణములు కలవు. పర్వతములలో యింద్రుడనదగిన హిమవంతునితో పోల్చదగి నట్టియు, దేవతల గర్వమడచునట్టియు మహిషాసురుని చంపుటకు వీలుగా బరువెక్కినదై యుండెను. అట్లుండియు, దూకమునుండియే తాపుతగులుటకు వీలైయుండ, భ్రమ రహితమై, శివుని (పాదము) కంటె తేలికగనూ నుండెను. అట్టి అంబిక నిన్ను రక్షించుగాక.

మార్గం శీతాంశుభాజామ్ సరభస మలఘున్ హంతు ముద్యన్నరారిన్
నేత్రై రుద్వృత్త తారై స్సచకిత మమరై రున్నమద్భి ర్వీక్ష్యమాణః
యస్యా వామో మహీయాన్ ముదిత సురమనాః ప్రాణ హృత్పాద పద్మః
ప్రాప్త స్తన్మూర్ధసీమామ్ సుఖయతు భవత స్సా భవానీ హతారిః॥

భవాని, మహిషాసురుని చంపుటకు ఎడమపాదమును అతివేగముతో నెత్తగా చంద్రమండలము నంటెను. కన్నులనువిప్పి ఆశ్చర్యముతో దేవతలు తలలెత్తిచూచిరి. దేవతలకు సంతోషమును కల్పించుపాదమును, మహిషునిచంపిన తరువాత దేవి వాని నెత్తిపై నుంచెను. అట్టి భవాని మీకు సౌఖ్యముల నిచ్చుగాక.

మూర్ధ న్యాపాతభగ్నే మిషమహిషతను స్సన్ననిశ్శబ్దకంఠః
శోణాబ్జాతస్య కాంతి ప్రతతఘనబృహన్మండలే పాదపద్మే
యస్యా లేభే సురారి ర్మధురసనిభృతద్వాదశార్ధాంఘ్రిలీలాం
శర్వాణీ పాతు సా వ స్త్రిభువనభయహృ త్స్వర్గిభి స్స్తూయమానా॥

దేవి పాదముక్రింద నలిగిచచ్చిన మహిషాసురుడు, మెడ వాలిపోయి, గొంతు కలో శబ్దము లేకుండెను. వాడు శర్వాణి పాదపద్మముపై పడియుండగా యెర్రని కాంతి వానిపై క్రమ్మెను. వాడు, మధువుతో కప్పబడి నిశ్చలముగానున్న తుమ్మెద వలె నుండెను. మూడులోకముల భయమును చాపినట్టియు, దేవతలచే స్తుతించబడు నట్టియు శర్వాణి మిమ్ము రక్షించుగాక.

పాదోత్క్షేపా ద్వ్రజద్భి ర్నఖకిరణశతై ర్భూషిత శ్చంద్రగౌరై
ర్మూర్ధాగ్రే చాఽఽపతద్భి శ్చరణతలగతై రంశుభి శ్శోణశోభైః
సంన్యస్తాలీనరత్నప్రవికచితకరై శ్చర్చితః క్షిప్తకాయై
ర్యస్యా దేవైః ప్రణీతో హవిరివ మహిష స్సాఽవతా దంబికా వః॥

దేవతలు వంగిన గేహములతో మహిషాసురుని, నైవేద్యముగా అంబికయొద్దకు తెచ్చిరి. వారి పదనఖకాంతులతో చంద్రునివలె తెల్లగను, మోగాళ్ళమొదలు ప్రసరించి ఎర్రగాను, వారు ధరించిన [illegible] రత్నముల కాంతులతోను, వాని తల అలంకరించబడి [illegible]. అట్టి అంబిక మిమ్ము రక్షించుగాక.

క్ష్వాఽయా తీక్ష్ణోగ్రధారాశతనిశితవపు స్త్వగ్రజరూప స్సురారిః
పాద శ్ఛాయం సరోజద్యుతి రణతిగుణ ర్వ్యాపితః క్వేతి దేవ్యాః
ధ్యాయంధ్యాయం స్తుతో యః స్సురరిపుమథనే విస్మయాబద్ధచిత్తైః
పార్వత్యా సోఽవతా ద్వ స్త్రిభువనసుమభి స్సాదరం వంద్యమానః॥

వజ్రాయుధపు వాడిగ్గాైన అంచులవలె తీక్ష్ణమై కఠినమైన మహిషాసురుని దేహమెక్కడ, ఋజువులేనిదియు, పద్మముతో సమానమైనదియు నగు దేవి పాదమెక్కడ, యని పార్వతీదేవిపాదమును మాటిమాటికి మూడులోకముల మహాత్ములు ధ్యానముచే స్తుతించిరి. మహిషుని చంపినందుకు వారి మనసులు విస్మయము చెందెను. అట్టి పార్వతీదేవిపాదము మిమ్ము రక్షించుగాక.

వజ్రిత్వం వజ్రపాణే ర్ధితితనయభిద శ్చక్రిణ శ్చక్రకృత్యం
శూలిత్వం శూలభర్తు స్సురకటకవిభో శ్శక్తితా షణ్ముఖస్య
యస్యాః పాదేన సర్వం కృత మమరరిపో ర్బాధ యైత త్సురాణామ్
రుద్రాణీ పాతు సా వో దనువిఫలయుధామ్ స్వర్గిణాం క్షేమకారీ॥

ఇంద్రునియొక్క వజ్రిత్వము (వజ్రము కలిగియుండుట) చక్రపాణియొక్క చక్రిత్వము (చక్రము కలిగియుండుట) శివునియొక్క శూలిత్వము, కుమారస్వామి శక్తితా (శక్తిని కలిగియుండగా) ఇవి అన్నియు రుద్రాణిపాదము కలిగియుండి, దేవి విరోధగానైన మహిషాసురుని చంపి, దానిని జయించలేకపోయిన దేవతలకు సౌఖ్యము చేకూర్చెను. అట్టి రుద్రాణి మిమ్ము రక్షించుగాక.

స్రస్తాంగ స్సన్నచేతాః భయహృతవచన స్సన్నదోర్దండశాఖః
స్థాణు ర్దృష్ట్వా య మాజౌ క్షణ మివ సరుషం స్థాణు రే వోపజాతః
తస్య ధ్వంసా త్సురారే ర్మహిషితవపుషో లబ్ధమానావకాశః
పార్వత్యా వామపాద శ్శమయతు దురితం దారుణం వ స్సదైవ॥

శివుడు, పరాక్రమశాలియైన మహిషాసురుని యుద్ధభూమియందు చూచినంతనే అవయవములు సడలినవాడై, ఏమియు చేయలేనివాడై, భయముతో మాటపోయి, గట్టిచేతులు చచ్చుపడి, స్థాణువయ్యెను. కీర్తిసంపాదించుట కిది సమయమని పార్వతి మహిషాసురుని యెడమకాలితో చంపెను. అట్టి పార్వతి యెడమపాదము మీ కెల్లప్పుడు దుఃఖమును పోగొట్టునదియగు గాక.

కుంతే దంత్రై ర్నిరుద్ధే ధనుషి విముఖితజ్యే విషాణేన మూలా
ల్లాంగూలేన ప్రకోష్ఠే వలయిని పతితే తత్కృపాణే స్వపాణేః
శూలే లోలాంఘ్రిపాత్రై గ్లలితకరతలా త్ప్రచ్యుతే దూర ముర్వ్యామ్
సర్వాంగీణం లులాయం జయతి చరణత శ్చండికా చూర్ణయంతీ॥

దేవియొక్క అంకుశము - శూలము మహిషుడు పండ్లతోపట్టుకొని, ధనుస్సు యొక్క త్రాడును కొమ్ములతో ఊడదీసి, ఆమె చేయి తోకతో చుట్టి, చేతినుండి కత్తి పడవేసి, కాళ్ళ త్రొక్కిడిచే త్రిశూలము చేతులనుండి పోయి దూరమున పడినప్పుడు, చండిక తనను క్రమ్మకొనుచు వచ్చుచున్న మహిషాసురుని కాలితో చంపెను. అట్టి చండికకు జయము గలుగుగాక.

శ్రీ దుర్గా ప్రింటింగ్ అండ్ పబ్లిషింగ్ హౌస్,
సత్యనారాయణపురం, విజయవాడ — 2.
1958.